


# విజయభాను

విశాఖపట్నం, బుధవారం 02-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 321 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రూ.2600 కోట్లతో
# భూగర్భ డ్రైనేజీ

- దాదాపు 10 వేల కిలో మీటర్లు పొడవు
- అన్ని జిల్లాల కలెక్టర్లు వివరాలందించాలి
- ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం
- స్వచ్ఛ పంచాయతీలుగా అన్ని గ్రామాలు
- ఐటి మంత్రి నారా లోకేష్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.2600కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. దాదాపు 10వేల కిలోమీటర్ల మేర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ తరువాయి 2లో

## జాతీయ రహదారులతో విశాఖ
# అనుసంధానం



వార్త 2లో..

# ప్రజలపై గుదిబండ



- క్రమంగా సబ్సిడీ ఎత్తవేత
- ప్రతీ నెలా బండపై రూ. 4 పెంపు
- వంటగ్యాస్ రాయితీ ఎత్తివేతపై ఆందోళన
- రాజ్యసభ రెండుసార్లు వాయిదా
- సభకు కనీస సమాచారమివ్వలేదు

దిల్లీ: వంటగ్యాస్‌పై రాయితీని క్రమంగా ఎత్తివేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రణాళికను వ్యతిరేకిస్తూ విపక్షాలు రాజ్యసభలో ఆందోళన చేపట్టాయి. దీంతో సభ రెండుసార్లు వాయిదా పడింది. ప్రతినెల ఒక్కొక్క సిలిండర్ ధరపై రూ.4 మేర పెంచాలంటూ చమురు, సహజవాయు మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేయడాన్ని టీఎంసీ సభ్యుడు డెరెక్ ఓ బ్రెన్ సభలో ప్రస్తావించారు. ధరలు తగ్గిస్తామంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్డీయే తరువాయి 2లో




## ప్రజల భాగస్వామ్యంతో శాస్త్రీయంగా
# భూములు రీ సర్వే జరగాలి

- రికార్డులు సక్రమంగా లేక భూదందాలు
- లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్

అనకాపల్లి : ప్రజల భాగస్వామ్యంతో శాస్త్రీయంగా భూములు రీ సర్వే జరగాలి ... జీపీఆర్ఎస్, గ్లోబల్ పొజిషనింగ్ విధానం ద్వారా భూమి హద్దులు నిర్ణయించాలని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు, సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'భూములు- రికార్డులు- పౌర సేవలు- ఆర్టీఐ (సమాచార హక్కు)' అంశంపై శ్రీ గౌరీ తరువాయి 2లో

## వివాదాస్పద వ్యాఖ్యల నేత
# దిగ్విజయ్ తొలగింపు

### కుంతియాకు బాధ్యతలు అప్పగింత



న్యూఢిల్లీ: రెండు తెలుగు రాష్ట్రాల్లో వరుస కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పుడిప్పుడే కోలుకొంటున్న కాంగ్రెస్ పార్టీలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణలో పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న దిగ్విజయ్ సింగ్‌ను మంగళవారం ఆ పదవి నుంచి తొలగించారు. ఆయన స్థానంలో మరో సీనియర్ నేత, తరువాయి 2లో

## ఎంపీల గైర్హాజరుపై
# అమిత్‌షా ఆగ్రహం

దిల్లీ: రాజ్యసభలో పార్టీ ఎంపీల గైర్హాజరుపై భాజపా జాతీయాధ్యక్షుడుఅమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా మరోసారి జరగరాదని ఎంపీలకు సూచించారు. రాజ్యసభలో సోమవారం భాజపా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. వెనకబడిన తరగతులకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు ప్రతిపక్షాలు ప్రతిపాదించిన నాలుగు సవరణలపై ఓటింగ్ నిర్వహించిన క్రమంలో భాజపా ఎంపీల తరువాయి 2లో



# అబూ దుజనా ఎన్‌కౌంటర్

- భారత భద్రతా దళాలకు అభినందనలు
- ఇదే ఉత్సాహంతో ముందుకెళ్లాలి
- జేకే నేత ఫరూక్ అబ్దుల్లా



న్యూఢిల్లీ: మోస్ట్ వాంటెడ్ తీవ్రవాది, లష్కరే తొయిబా కశ్మీర్ చీఫ్ అబూ దుజనాను మట్టుబెట్టిన భారత భద్రతా దళాలకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అతడి పీడ నుంచి విముక్తి చేసినందుకు భారత ఆర్మీకి అభినందనలు తెలుపుకుంటున్నట్లు జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. భద్రతా బలగాలు ఇదే ఉత్సాహంతో ముందుకెళ్తా యని ఆశిస్తున్నాను. అప్పుడే రాష్ట్రంలో శాంతి, ప్రశాంతత వెల్లివిరుస్తుంది... అని వ్యాఖ్యానిం చారు. మంగళ వారం పుల్వామా జిల్లాలోని హక్రిపొరాలో జరిగిన ఎన్‌కౌంటర్లో భారత ఆర్మీ అబూ దుజనా, అతడి సహచరుడిని మట్టుబెట్టింది. ఆర్మీ చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో ఇదే అతిపెద్ద విజయంగా భావిస్తున్నారు.

***భార్యను చూసేందుకని వచ్చి....***
***అబూ దుజనా చిక్కాడిలా..!***

లష్కరే తొయిబా చీఫ్, తరువాయి 2లో

## సెప్టెంబర్ చివరికల్లా
# యుద్ధ విమాన మ్యూజియం


- విశాఖ వాసులను త్వరలో హెలీ టూరిజం
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖ సిటీః ఈ ఏడాది సెప్టెంబర్ మాసాంతానికల్లా టియు-142 యుద్ధ విమాన తరువాయి 2లో




## టేకిట్ ఈజీ




గ్యాస్ పై సబ్సిడి
తీసేస్తారట...
మన నెల బడ్జెట్ కొంత
పెరిగినట్టే !!

## డ్రగ్స్ కేసులో హీరో నందు విచారణ పూర్తి



హైదరాబాద్ : డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడు కెల్విన్ ఫోన్‌కాల్స్ డేటా ఆధారంగా వర్ధమాన హీరో నందు అలియాస్ ఆనంద కృష్ణను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. డ్రగ్స్ తరువాయి 2లో



# జాతీయ రహదారులతో విశాఖ అనుసంధానం

**చరిత్రలో నిలిచిపోయే జాతీయ రహదారులు విశాఖ జిల్లా సొంతం**
**రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి**
**చింతకాయల అయ్యన్నపాత్రుడు**

విశాఖలో రూ. 19 వందల కోట్లతో 284 కిమీ పొడవుతో 2 ముఖ్య జాతీయ రహదారుల నిర్మాణాలు

3 వేల కోట్లతో 444 కిలో మీటర్ల పొడవుతో రాజమండ్రి - రంపచోడవరం - కేడీపేట - లంబసింగి - చింతపల్లి - పాడేరు - అరకు - విజయనగరం కలుపుతూ డబుల్ రోడ్ల నిర్మాణం

అనంతపురం నుండి అమరావతి వరకు 27 వేల కోట్లతో 393 కిలో మీటర్ల 6 లైన్ల స్ట్రైట్ రోడ్డు నిర్మాణం

విశాఖపట్నంః ఒడిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి నుండి బలిమెల, సీలేరు, చింతపల్లి, నర్సీపట్నం, చోడవరం, సబ్బవరం వరకు (నర్సీపట్నం నార్త్ బైపాస్), నర్సీపట్నం - తుని (నర్సీపట్నం సౌత్ బైపాస్) నూతనంగా జాతీయ రహదారిని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర రహదారుల భవనాల శాఖ మంత్రి సిహెచ్. అయ్యన్నపాత్రుడు తెలిపారు. సుమారు 284 కిలో మీటర్ల మేర నిర్మించే ఈ జాతీయ రహదారికి సుమారు రూ. 1900 కోట్ల అంచనా వేయడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రి నూతనంగా నిర్మించే జాతీయ రహదారుల విషయాలపై జిల్లా కలక్టర్ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ రోడ్ల నిర్మాణాల గురించి డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్)ను తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్మాణాలలో అటవీ ప్రాంతం, ఇరిగేషన్ కాలువలు, బిఎస్ఎన్ఎల్, విద్యుత్ లైన్లకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నివేదికను తయారు చేయాలని సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా, సమస్యలు తలెత్తకుండా ముందుగానే వాటిని గుర్తించి పనులను మొదలు పెట్టాలన్నారు.

జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ మరియు మైదాన ప్రాంతాలలో జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి భూ సేకరణ పనులకు అధికారుల బృందాలను నియమించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో అన్ని రకాల చర్యలు తీసకోవడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్, డిక్లరేషన్‌కు కొంత సమయం పడుతుందని ప్రతిపాదనలు ఆమోదం కొరకు ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ఈ నెలలో టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు.

అనంతరం విలేఖర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పూర్తి స్థాయి డిపిఆర్ రూపొందించాల్సి వుందన్నారు. 660 హెక్టార్లు భూ సేకరణ చేయవల్సి వుందన్నారు. నర్సీపట్నం నుంచి వచ్చే నూతన జాతీయ రహదారి సబ్బవరం వద్ద జాతీయ రహదారితో అనుసంధానం చేస్తామని, అదే విధంగా నర్సీపట్నం నుంచి వచ్చే నూతన జాతీయ రహదారిని తుని వద్ద జాతీయ రహదారితో అనుసంధానిస్తామన్నారు. విశాఖ జిల్లా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల గుండా ఈ జాతీయ రహదారి వెళుతుందన్నారు. రోడ్లు వేసేటప్పుడు టెలిఫోన్ లైన్లు, ఇరిగేషన్ కెనాల్స్‌కు నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ రహదారి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించడానికి ప్రతీ 15 రోజుల కొకసారి సమీక్ష నిర్వహిస్తున్నట్లు

మంత్రి తెలిపారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగిస్తున్నామన్నారు. ప్రతీ 50 కిలో మీటర్లకు మరుగుదొడ్లు నిర్మాణాలు, డ్రైవర్లకు విశ్రాంతి గృహాలు, కేంటీన్లు, తదితరాలను నిర్మించడం జరుగుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిలో భాగంగా రాజమండ్రి నుండి రంపచోడవరం, కేడీపేట, లంబసింగి, చింతపల్లి, పాడేరు, అరకు మీదుగా విజయనగరానికి 440 కిలో మీటర్ల పొడవైన జాతీయ రహదారిని మంజూరు చేసిందని తెలిపారు. ఇందుకు రూ. 3 వేల కోట్ల ఖర్చు అవసరమౌతుందన్నారు. ఈ విధంగా మన జిల్లా గుండా మూడు జాతీయ రహదారులు వెళతాయని తద్వారా ఈ ప్రాంతంలోని అన్ని రంగాలలోను అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం నుండి అమరావతి వరకు 5 జిల్లాలను కలుపుకుని రూ. 27 వేల కోట్ల వ్యయంతో 393 కిలో మీటర్ల పొడవుగల 6 లైన్ల నేషనల్ ఎక్స్‌ప్రెస్ హైవే స్ట్రైట్ రోడ్ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్నాదని, భారత దేశంలోనే ఈ జాతీయ రహదారి మూడవది అవుతుందని, అదే విధంగా అతి పెద్ద పొడవైన రోడ్డుగా దేశంలోనే మొదటి నిర్మాణంగా పేరుగాంచనున్నదని మంత్రి తెలిపారు.

మన ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనలలో ఈ జాతీయ రహదారి వెంబడి రైలు మార్గాన్ని కూడా నిర్మించే ఆలోచన చేశారన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, జాతీయ రహదారుల ఇంజనీర్ ఇన్ చీఫ్ సుబ్బరాయ శర్మ, విజయవాడ ఆర్ అండ్ బి ఎన్‌హెచ్ ఎస్ఇ మనోహార్ రెడ్డి, విశాఖపట్నం, కాకినాడ ఎస్ఇ జిఎస్ఎన్ నారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. శ్రీనివాసరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆలాన్ చాంగ్ తెరాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యాధుల బారిన పడకుండా ఎంఆర్ వ్యాక్సిన్ చేయించాలి



పాయకరావుపేట : 15 ఏళ్ళ వయస్సులోపు పిల్లలందరికీ మీజిల్స్ రూ బెల్లా(ఎంఆర్ ) వ్యాక్సినేషన్ తప్పని సరిగా అందించాలని పాయకరావు పేట పిహెచ్ సి అభివృద్ధి కమిటి చై ర్మన్ పెదిరెడ్డి శ్రీను అన్నారు. స్థానిక శ్రీ ప్రకాష్ కళాశాల ఆవరణలో స్థానిక పిహెచ్ సి ఆద్వర్యం లో మంగళవారం విధ్యార్ధులకు ఎంఆర్ వ్యాక్సినే షన్ చేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఎంఆర్ వేక్సిన్ ను అందించటం ద్వారా పలు రకాల వ్యాధుల నుంచి పిల్లలను కాపాడవచ్చన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన పెదిరెడ్డి చిట్టిబా బు మాట్లా డుతూ తమ పిల్లలకు వ్యాక్సిన్ అందించేందుకు వారి తల్లి దండ్రులు బాధ్యత తీసుకోవాలన్నా రు. విధ్యాధికారిణి శిరీష మాట్లాడు తూ తమ పిహెచ్ సి పరిధిలో నేటి నుంచి 2వారాలపాటు పాఠశాలల్లో వుండే పిల్లలకు వ్యాక్సిన్ అందించే దుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి 200 మంది పిల్లలకు ఒక ఏఎన్ఎమ్ ను నియ మించామని, ఈ ప్రక్రియ నేటి నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకూ నిరంతరాయంగా కొనసాగి స్తామన్నారు. శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీర్రాజు మాట్లా డుతూ తమ కళాశాల విద్యార్ధులకు వేక్సినేషన్ చేయించటానికి చర్య లు తీసుకున్నందుకు యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ స్వామి ఆలయ చైర్మన్ యాళ్ళ వర హాలబాబు, సిడిసి చైర్మ న్ బోయిడి శ్రీనుతోపాటు పలువురు ఏఎన్ ఎమ్ లు,విధ్యార్ధులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రక్షణ గోడలు నిర్మించారు, కల్వర్ట్ మరిచారు

రావులపాలెం : రావులపాలెం మండల పరిధి, పొడగట్లపల్లి, నవజీవన్ నగర్ పంట కాలువకు రెండు వైపుల రక్షణ గోడను నిర్మించి కల్వర్టును మరిచిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. స్థానిక సమాచారము మేరకు వివరాలలోనికి వెళితే గన్నవరం ప్రధాన కాలువకు చేర్చి గ్రామంమీదుగా పంట కాలువకు సుమారు 200 మీటర్ల పొడవున ఇరువైపుల రక్షణ గోడను నిర్మించారు. పూర్వం నుండి 200 కుటుంభాల ప్రజలు పంట కాలువకు తూరల సాయంతో మారాన్ని ఏర్పాటు చేసుకున్నారు. త్రాగునీటి కోసం ప్రధాన కాలువకు ఈ మార్గం గూండా వెళ్ళి త్రాగు నీటిని తీసుకు వచ్చేవారు. అయితే లోగడ పంట కాలువల మరమ్మత్తుల భాగంగా ఏర్పరచుకున్న మార్గాన్ని జె.సి.బి.తో త్రవ్వి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని చేతులు దులుపుకున్నారు. పని పూర్తి చేసుకున్న నాటి నుండి ఇప్పటి వరకు పంట కాలువపై మార్గాన్ని ఏర్పాటు చేయలేదు. ఇదే అంశాన్ని పి.డబ్యూ.డి. అధికారులకు, పంచాయితీ పాలక వర్గానికి తెలిచయపరచినా ప్రయోజనం లేకుండా పోయింది. గ్రామస్తుల సౌకార్యార్ధం ప్రధాన కాలువకు గతంలో రేవును నిర్మాణం చేసారు. దాన్ని కూడా పూడిక తీసిన మట్టితో పూర్తిగా కప్పివేయడంతో ప్రజలు కష్టాలు బారిన పడి ప్రమాధం అంచున పనులు పూర్తి చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. దీని ప్రభావంతో గ్రామస్తులు సుమారు కిలోమీటరు దూరంలో గల కాలువ రేవులకు వెళ్ళి త్రాగు నీటిని తెచ్చుకునే పరిస్థితులు ఏర్పాడ్డాయి. కాలువ రేవుకు వెళ్ళడానికి తాత్కాలికముగా ఏర్పాటు చేసుకున్న తాడిపట్టెలుపై ప్రయాణం చేయడం అత్యంత ప్రమాదకరంగా మారించి.

దీనిపై స్త్రీలు, వృద్దులు పయనిస్తు ఉంటారు. ఈ ఒరవడిలో పలువురు జారి పడడంతో గాయాలు పడిన దాఖలాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పంట కాలువలపై యదా స్థితిలో భాటను ఏర్పాటు చేసి, మట్టితో కప్పిన కాలువ రేవును పునరుద్దరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

మొదటి పేజీ తరువాయి

## డ్రగ్స్ కేసులో హీరో నందు విచారణ పూర్తి

కేసులో భాగంగా 12వ రోజు మంగళవారం ఉదయం నందు నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయానికి హాజరయ్యారు. కెల్విన్, జీశాన్‌లతో నందుకు పరిచయం ఉందని, అందులో భాగంగానే డ్రగ్స్ వ్యవహారంపై ప్రశ్నించనున్నామని సిట్ అధికారులు ఇప్పటికే వెల్లడించిన విషయం విదితమే. ఆ దిశగా సిట్ అధికారులు...నందూను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సుమారు మూడు గంటల పాటు ఆయన్ని సిట్ అధికారులు విచారణ జరిపారు. ప్రధానంగా కెల్విన్‌తో సంబంధంపై సిట్ ఆరా తీసినట్లు తెలిసింది. నందు విచారణతో తొలి విడత విచారణ పూర్తయింది.

కాగా వర్ధమాన నటుడు తనీష్‌ను కూడా సిట్ నిన్న ప్రశ్నించిన విషయం విదితమే. ఇప్పటివరకూ సిట్ అధికారులు చిత్రపరిశ్రమకు చెందిన 11మందిని విచారణ చేశారు. ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, కెమెరా మెన్ శ్యామ్ కే నాయుడు, నటుడు సుబ్బరాజు, హీరోలు తరుణ్, నవదీప్, సినీనటి చార్మీ, ముమైత్ ఖాన్, ఆర్ట్ డైరెక్టర్ చిన్నా, హీరో రవితేజ, ఆయన డ్రైవర్ శ్రీనివాసరావు, తనీష్ సిట్ విచారణకు హాజరయ్యారు. కాగా తర్వలో మరికొందరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం.

## ప్రజలపై గుదిబండ

సర్కార్ విస్మరిస్తోందని విమర్శించారు. ఈ అంశంపై తామిచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఇందుకు మద్దతు పలికిన ఇతర విపక్ష సభ్యులు రాయితీ ఎత్తివేతపై రాజ్యసభకు కనీసం సమాచారమైనా ఇవ్వలేదని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. ఎన్డీయే సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. వంటగ్యాస్‌పై రాయితీ ఎత్తివేయరాదంటూ నినదించారు. ఈ గందరగోళం మధ్య రాజ్యసభ ఒకసారి వాయిదా పడింది. తిరిగి సమావేశమయ్యాక చమురు, సహజవాయువు శాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. పేదలకు రాయితీ కొనసాగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయినా విపక్షాలు ఆందోళన కొనసాగించగా రాజ్యసభ మరోసారి వాయిదా పడింది.

## వివాదాస్పద వ్యాఖ్యల నేత దిగ్విజయ్ తొలగింపు

కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అయిన రామచంద్ర కుంతియా(ఆర్.సి. కుంతియా)ను తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ఒక ప్రకటనను విడుదల చేసింది. కుంతియాకు సెక్రటరీగా మరోనాయకుడు సతీశ్ నియమితులయ్యారు.

తన పదవీ కాలంలో దిగ్విజయ్ సింగ్.. పని తీరుతో కంటే పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఆ మధ్య ఐసిస్ సానుభూతిపరుల విషయంలో, ఇటీవల వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్ కేసులోనూ డిగ్గీ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పలు సందర్భాల్లో పార్టీ సైతం ఇరుకున పడేలా వ్యవహించిన ఆయను ఉన్న పళంగా తప్పించడం వెనుక కారణాలు ఏమిటనేది తెలియాల్సిఉంది. దీనిపై స్థానిక కాంగ్రెస్ నేతలు స్పందించాల్సిఉంది.

## ఎంపీల గైర్హాజరుపై అమిత్‌షా ఆగ్రహం

సంఖ్య తక్కువగా ఉండటంతో 74-52 ఓట్ల తేడాతో బిల్లు ఆమోదం పొందాయి. అయితే భాజపాకు చెందిన దాదాపు 20 మంది వరకు సభ్యులు నిన్న పార్లమెంట్‌కు గైర్హాజరైనట్లు సంబంధిత వర్గాల సమాచారం.

ఈ నేపథ్యంలో మంగళవారం భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగగా.. గైర్హాజరు విషయంపై అమిత్‌షా అసంతృప్తి వ్యక్తం చేశారు. విప్ జారీ చేసినా కూడా సభ్యులు రాకపోవడంపై మండిపడ్డారు. పార్టీ విప్ జారీ చేస్తే.. సభ్యులు కచ్చితంగా హాజరుకావాలి. దీనిపై పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా తగిన చర్యలు చేపట్టారు. సదరు ఎంపీలపై నేరుగా మాట్లాడనున్నారు. ఇలాంటిది మరోసారి రిపీట్ అవ్వొద్దు అని సూచించారు అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్ కుమార్ తెలిపారు.

దీంతో పాటు ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓట్ల గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సరిగ్గా ఓటువేయాలని షా ఎంపీలకు సూచనలు చేశారు.

## అబూ దుజనా ఎన్‌కౌంటర్

మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు అబూ దుజనా ఎన్‌కౌంటర్‌లో పలు ఆసక్తికర విష యాలు వెలుగులోకి వస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌లో అనేక ఉగ్రదాడులకు సూత్రధారిగా ఉన్న అబూ దుజనాను... భద్రతా దళాలు వల పన్ని మరీ మట్టుబెట్టాయి. గతంలో పలుమార్లు పోలీసుల కళ్లుగప్పి తన భార్యను కలుసుకుని వెళ్లిన అతడు మళ్లీ అదే స్కెచ్ వేశాడు. అయితే ఈ సారి మాత్రం పోలీసులు అతడి కదలికలను పసిగట్టాయి. సోమవారం రాత్రి అతడు హక్రిపొరాకు వచ్చినట్టు తెలియగానే ఆ ఇంటి చుట్టూ కొందరిని కాపలా పెట్టారు. దాదాపు రెండు గంటల పాటు వేచి చూశారు.

ఉదయం 4:30 ప్రాంతంలో భద్రతా దళాలు అబూ దాగి ఉన్న ఇంటిని చుట్టుముట్టాయి. అదే సమయంలో అబూతో పాటు అతడి సహచరుడు అరిఫ్ లిల్హారీ కూడా ఉన్నట్టు తెలుసుకున్నారు. భద్రతా దళాల రాకను పసిగట్టిన వెంటనే ఇంట్లో నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరపడం ప్రారంభించారు. అబూ ఇదివరకే అనేకమార్లు తప్పించుకుని పారిపోవడంతో ఈ సారి ఆర్మీ ఆ చాన్స్ ఇవ్వలేదు. వేరే అవకాశం లేక ఆ ఇంటిని పేల్చివేసి అతడిని మట్టుబెట్టినట్టు చెబుతున్నారు.

దుజనా కశ్మీర్ లోయలో లష్కరే తొయిబా చీఫ్‌గా ఉన్నప్పటికీ... ఉగ్రసంస్థలోని మిగతా సభ్యులతో అతడి స్థానంపై వివాదం నెలకొంది.. దీంతో అతడినుంచి ఆయుధాలు తీసేసుకున్నారని చెబుతున్నారు. ఏజీజీ కేటగిరీ ఉగ్రవాదిగా ఉన్న అతడిని మట్టుబెట్టిన భద్రతా బలగాలకు, పౌరులకు రూ.15 లక్షల రివార్డు కూడా ఉంది.

## రూ.2600 కోట్లతో భూగర్భ డ్రైనేజీ

ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్ల నుంచి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఐదువేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

నరేగా అనుసంధానంతో నాణ్యమైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికను లోకేశ్ ఖరారు చేశారు. ఆగస్టు 4వ తేదీలోగా పరిపాలనా అనుమతులు అన్ని పూర్తి చేయడంతో పాటు పదో తేదీ నాటికి మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేయాలని లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 15కల్లా శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు సెప్టెంబర్ ఒకటో తేదీకల్లా పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని 100 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ప్రారంభం కావాలన్నారు. ఈ ఏడాది చివరి నాటికి పనులు పూర్తిచేసి స్వచ్ఛ పంచాయతీలుగా అన్ని గ్రామాలను తీర్చిదిద్దాలని ఆదేశించారు.

## ప్రజల భాగస్వామ్యంతో శాస్త్రీయంగా భూములు రీ సర్వే జరగాలి

గ్రంథాలయంలో పబ్లిక్ ఫోరం, లోక్‌సత్తా సహకారంతో జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక కొన్నేళ్లుగా భూముల సర్వే జరగకపోవడం వల్ల రికార్డులు సక్రమంగా లేక భూ దందాలు పెరిగాయని ఆరోపించారు. బ్రిటిష్ కాలం నాటి భూ రికార్డులే నయమన్నారు. భూ రికార్డులు సంస్కరిస్తే కోర్టుల్లో కేసుల భారం, నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు. కోర్టుల్లో 60 శాతం కేసులన్నీ భూములకు సంబంధించినవేనన్నారు. భూ రికార్డుల స్థిరీకరణకు ముందు ఉన్న రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. దీని వల్ల అభ్యంతరాలు, లోపాలును ప్రజలు ఎత్తి చూపే వీలుంటుందన్నారు. రికార్డులకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ, అభ్యంతరాలు స్వీకరించి రికార్డులను సరిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విధిగా డిజిలైజ్డ్ చేసి ఆ రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం వ్యవస్థ వచ్చి 37 ఏళ్లు కావస్తున్నా ఇంత వరకు అందరికీ పాస్ పుస్తకాలు అందకపోవడం విచారకరమన్నారు. రిజిస్ట్రేషన్‌కు ముందు భూమి సర్వే తప్పనిసరిగా అమలు చేయాలి, ప్రజలకు చుక్కలు చూపిస్తున్న వెబ్‌ల్యాండ్‌ను సంస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచడమే సమాచార హక్కును కల్పించడమవుతుందన్నారు.

రిజిస్ట్రేషన్‌కు ముందు భూమిని సర్వే చేయడం వల్ల కొనుగోలుదారు, అమ్మకందార్లకు మేలు చేకూరుతుందని, సరైన విస్తీర్ణం, సర్వే నెంబర్లు, సబ్ డివిజన్లతో ఖచ్చితమైన రిజిస్ట్రేషన్ దస్తావేజుల తయారీకి ఉపయోగపడుతుందన్నారు. భూ సమస్యల కోసం ఏర్పాటైన భూ లోక్‌అదాలత్‌లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ శాఖను మానవీయ సంబంధంగా మార్చాలి. అంతిమంగా భూమికీ మనిషికీ ఉండే సంబంధం కాపాడాలన్నారు. శాస్త్రీయత, సరైన పరిశీలన లేకుండా తప్పుల తడకగా రూపొందించిన నిషేధిత ఆస్తుల జాబితాను సంస్కరించాలని 2016 జూలైలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలును తక్షణం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూముల రికార్డులకు సంబంధించి ఆర్టీఐ చట్టం ద్వారా ఏ విధంగా సమాచారం పొందవచ్చన్న విషయంపై విషయ పరిజ్ఞానం కల్పించే లక్ష్యంతో సదస్సు నిర్వహించిన గ్రంథాలయం కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. పౌర సేవలు చట్టం అమల్లోకి తెచ్చేందుకు ప్రజలు ఉద్యమించాలన్నారు. దీనివల్ల ప్రతి పనికి గడువు ఉంటుంది. అవినీతి అంతానికి పక్కాగా పౌరుల సేవల చట్టం అమల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆర్టీఐ కంటే శక్తివంతం పౌరసేవల చట్టమన్నారు.

లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ భూ కుంభకోణాలను రాష్ట్రంలో తొలిసారిగా వెలుగులోకి తీసుకువచ్చింది లోక్‌సత్తా పార్టీయేనన్నారు. ఒకసారి ఒక ఉద్యోగి అవినీతికి పాల్పడ్డాని సంస్థ నిర్ణయిస్తే అది ప్రభుత్వానికి శిరోధార్యం కావాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పోవడంతోపాటు ఉద్యోగి కుటుంబానికి చెందిన ఆస్తులు పోతాయన్న భయం ఉంటే చాలామంది అవినీతికి దూరంగా ఉంటారన్నారు. అక్రమార్జన మత్తులో అవినీతి అధికారులు మునిగితేలుతున్నారని ఆయన ఆరోపించారు. పబ్లిక్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్, గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ప్రజా ప్రయోజన అంశాలపై ప్రజలకు అవగాహ కల్పించడం, సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపడం ధ్యేయం భవిష్యత్‌లో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

ఈ సదస్సులో రాష్ట్ర వ్యవసాయ వృత్తిదార్ల యూనియన్ అధ్యక్షుడు పి.ఎస్.అజయ్‌కుమార్; శ్రీ గౌరీ గ్రంథాలయ గౌరవ అధ్యక్షుడు మళ్ల సాంబశివరావు, మళ్ల సత్యనారాయణ, లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మారిశెట్టి భాస్కరరావు, ప్రొగ్రాం కన్వీనర్ కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ), గ్రంథాలయ సభ్యులు బుద్ధ శంకరరావు, కాండ్రేగుల జగ్గారావు, బొడ్డేడ జగ్గఅప్పారావు, బి.ఆర్.ఎస్.పి.అప్పలస్వామినాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, ఆర్టీఐ కార్యకర్తలు, సీనియర్ జర్నలిస్టులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన ముఖాముఖిలో పలువురు వివిధ అంశాలను సంధించిన ప్రశ్నలకు జయప్రకాష్ నారాయణ్ సమాధానమిచ్చారు. ఆద్యంతం ఉద్వేగపూరితంగా ఆయన చేసిన ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం జయప్రకాష్‌నారాయణ్, భీశెట్టి బాబ్జీలను గ్రంథాలయం తరుపున జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. 'భూములు-రికార్డులు-పౌర సేవలు-ఆర్టీఐ అంశంపై బహిరంగ సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోనే విస్తృతంగా చర్చకు తెరలేపిన కాండ్రేగుల వెంకటరమణను జయప్రకాష్‌నారాయణ్ ప్రశంసిస్తూ దుశ్శాలువగా సత్కరించడం ప్రత్యేకతను సంతరించుకుంది.

## సెప్టెంబర్ చివరికల్లా యుద్ధ విమాన మ్యూజియం





మ్యూజియం ప్రజల సందర్శనార్థం సిద్ధం అవుతుందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ సాగర తీరంలో నిర్మాణంలో ఉన్న టియు-142 యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టు పనులను మంగళవారం అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. వుడా ఉపాధ్యక్షుడు బస్వంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భవానీ శంకర్, ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి లెఫ్టినెంట్ ఎన్ఆర్ కుమార్ తదితరులు దశల వారీగా జరుగుతున్న పనుల ప్రగతిని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన టియు-142 యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టును విశాఖ నగరానికే తలమానికంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సాగర తీరంలో ఒకే చోట సబ్ మెరైన్ మ్యూజియం, టియు-142 యుద్ధ విమాన మ్యూజియం విశాఖ నగరంలోనే ఏర్పాటు చేయడం గమనార్హం అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రపంచ పటంలో విశాఖకు ఒక సముచిత స్థానం లబిస్తుందనే భావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించే విధంగా సబ్‌మెరైన్, యుద్ధ విమాన మ్యూజియలతో పాటు వార్ మెమోరియల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. సబ్ మెరైన్, యుద్ధ విమాన మ్యూజియంలను విద్యార్థులు సందర్శించడం ద్వారా వారిలో దేశభక్తి పెంపొందే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పాఠశాలల విద్యార్థులు అందరూ ఈ మ్యూజియంలను తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ అతిథి గృహంలో వుడా ఉపాధ్యక్షుడు బస్వంత్ కుమర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భవానీ శంకర్‌తో మంత్రి సమావేశమై వుడా ప్రాజెక్టు ప్రగతిని సమీక్షించారు. కొత్త ఏజెన్సీకి హెలీటూరిజం పనులను అప్పగించినందున సాధ్యమైనంత త్వరగా నగర ప్రజలకు హెలీటూరిజం అందుబాటులోకి వచ్చేలా చూడాలని ఆదేశించారు. రూ. 100 కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ఎన్ఏడి ఫ్లై ఓవర్ నిర్మాణమునకు సంబంధించి టెండర్ల ఖరారు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు రంగం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంవిపి కాలనీలో నిర్మించేందుకు ప్రతిపాదించిన కళాతరంగిణి ఆడిటోరియం స్థానంలో న్యూఢిల్లీలోని ఇండియా హేబిటేట్ సెంటర్ తరహాలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ఉండే అవకాశాలను పరిశీలించామన్నారు. ముడసర్లోవ థీమ్ పార్క్ అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు.

### అర్హులు అందరికీ
# పట్టాలు తప్పక పంపిణీ చేస్తాం

- జివియంసి పరిధిలోని 4,5,6 వార్డుల్లోని 792 మందికి భూ పట్టాలు పంపిణీ
- గత మూడేళ్లలో 4,5,6 వార్డుల్లో రూ.57కోట్ల విలువైన 397 పనులు మంజూరు
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ప్రభుత్వం జారీ చేసిన 296 జిఓ ప్రకారం అర్హులు అందరికీ భూ పట్టాలను తప్పక పంపిణీ చేస్తామని, ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు.

భీమిలి నియోజకవర్గం పరిధిలోని పరదేశీపాలెం రాజీవ్ గృహ కాలనీ కల్యాణ మండపంలో జివియంసి 4,5,6 వార్డుల్లోని 792 మంది లబ్ధిదారలకు మంగళ వారం భూ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ వందగజాల్లోపు ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి ఆ భూమిపై హక్కు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన రెండు విడతల భూపట్టాల పంపిణీ కార్యక్రమంలో మొత్తం 51 వేల 911 మందికి రూ.8వేల 369 కోట్ల విలువ చేసే 35 లక్షల 9వేల 750 చదరపు గజాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమిలి నియోజకవర్గం పరిధిలోని 4,5,6 వార్డుల్లో గత రెండు విడతల్లో 5వేల 508 మందికి భూ పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఎంతో పారదర్శకంగా ఈ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

రాష్ట్ర విభజన వల్ల ప్రభుత్వం తీవ్ర ఆర్థిక లోటును ఎదుర్కొంటున్నప్పటికీ గత మూడేళ్లలో కేవలం ఈ మూడు వార్డుల్లో రూ.57కోట్ల విలువ చేసే 397 పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ తూ.చా తప్పకుండా అన్ని వాగ్దానాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

జోన్-1 జోనల్ కమిషనర్ సత్యవేణి, 4,5,6 వార్డుల మాజీ కార్పొరేటర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిళ్లలమెట్టలో గృహ నిర్మాణ సంస్థకు చెందిన కౌంటర్



భీమునిపట్నం: మున్సిపాల్టీ పరిధిలో గల బిళ్లలమెట్టలో ఏర్పాటు చేసిన గృహ నిర్మాణ సంస్థకు చెందిన కౌంటర్‌లో ఇంటి పట్టా జెరాక్స్, ఆధార్ కార్డు, జెరాక్స్, రేషన్‌కార్డు జెరాక్స్‌లతో లబ్ధిదారులు ఆగస్టు 1నుంచి 5లోపు పత్రాలు అందజేయాలని, అందజేయని లబ్ధిదారుల ఇండ్లను ఏ విధమైన నోటీ సులు ఇవ్వకుండా రద్దు చేస్తా మని గృహ నిర్మాణ సంస్థ అధి .కారులు

## సైకిల్ షెడ్ నిర్మించిన పూర్వ విద్యార్థులు

భీమునిపట్నం: భీమిలిలో సెయింటాన్స్ ఎయిడెడ్ హైస్కూలులో 1982-1983లో ఏడవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు, ఆ స్కూల్‌లో చదువుచున్న విద్యార్థినులకు సైకిల్ షెడ్ నిర్మించారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలికి చెందిన పూర్వ విద్యార్థులు సొంత నిధులతో సైకిల్ షెడ్ నిర్మించారు. అభ్యాచ్‌కు చెందిన స్థానిక విద్యార్థులు కట్టమూరి రమణ రావు, సూరి శ్రీను, నరేంద్రకుమార్, మంతా శ్రీనివాస్, పైడిశెట్టి సత్యనారాయణ, కె.సన్యాసిరావు, కట్టమూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు. వీరిని సెంటాన్స్ పాఠశాల కో-ఆర్డినేటర్ సిస్టర్ దీప, మరియాగ్రేస్ పూర్వ విద్యార్థులను అభినందించారు.

## మద్యం దుకాణం తొలగించాలని ధర్నా



భీమునిపట్నం: ఎక్సైజ్ కార్యాలయం వద్ద పాండ్రంగి గ్రామంలో పంచాయితీ కార్యాలయం, అల్లూరి జనన గృహం, పాఠశాల, వేణు గోపాల స్వామి ఆలయానికి దగ్గరలో మద్యం దుకాణం వుండడం వల్ల విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి దూరంగా షాపులను తరలించాలని, బెల్టు షాపులను నిర్మూలించాలని భీమునిపట్నం ఎక్సైజ్ సిఐ రాజశేఖర్‌కు వినతి పత్రం వైసీపీ సమన్వయకర్త అక్రమాని విజయ నిర్మల ఇచ్చారు. ఇందులో వైసీపీ భీమిలి టౌన్ అధ్యక్షులు అక్రమాని వెంకటరావు, పాం డ్రంగి గ్రామస్తులు, ఎ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### గీతం వైద్య విద్యార్థుల
## ఎన్‌ఎస్‌ఎస్ సేవలు



సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల విద్యార్థులు సభ్యులుగా గల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో స్థానిక మంగ మారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిం చినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.రమణ రావు తెలిపారు. పాఠశాలను దత్తత స్వీకరిం చడంతో పాటు దాదాపు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించామని పేర్కొన్నారు.

పాఠశాలలోని విద్యా ర్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, ప్రొఫెసర్ జి.సుబ్బారావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

### అంతకాపల్లిలో
## పొలం పిలుస్తోంది



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో శ్రీదేవి

సబ్బవరం: మండలంలోని పొలం పిలుస్తోంది కార్యక్రమం భాగంగా అంతకాపల్లి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో సర్పంచ్ చొక్కాకుల గోవింద, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ నారుమడిల వివరాలు గురించి వివరించారు. అలాగే సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలు వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం.మహ లక్ష్మినాయుడు, వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

### వాటర్ క్యాన్లు పంపిణీ

రావికమతం : చోడవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకల్లో భాగంగా రావికమతంలో టి.ఆదిమూర్తి, గరాపాటి సత్తిబాబు 20 మంది మంచినీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.సత్యదేవ్, సలీం, శంకరరావు, పి.దేవ, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వంగలి రైతులకు పెట్రో యూనివర్శిటీ
## పరిహారం చెక్కులు పంపిణీ
### ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జాయింట్ కలెక్టర్ సృజన

సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సీతారామ కల్యాణ మండపంలోని మంగళవారం వంగలిలో పెట్రో యూనివర్శిటీ ఏర్పాటు నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన పాల్గొని వారి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి మాట్లాడుతూ పెట్రో యూనివర్శిటీ మొత్తం రెండు వందల పదకొండు ఎకరాలకు గాను, 144.02 ఎకరాలలో 115 మంది రైతులున్నారు. ఇందులో 28మంది డి.ఫారం పట్టాలు పొందిన వారు మరియు 87మంది భూ ఆక్రమణదారులకు ఇరవై మూడు కోట్ల రూపాయలు విలువ గల పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మిగతా 12మంది రైతులు కోర్టుకు వెళ్ళడంతో వారికి పరిహారం అందలేదని, వారిని మీరే అప్పు ఇస్తే వాళ్ళకి కూడా నష్ట పరిహారం అందజేస్తామని అన్నారు. వంగలి గ్రామంలో త్వరలో మహారాష్ట్ర ఇనిస్టిట్యూట్ ఆఫ టెక్నాలజీ రాబోతుందని తెలిపారు. సబ్బవరం మండలం విద్యా హబ్‌గా తయారవుతుంటే ఎంతో ఆనందంగా వుందని అన్నారు. నష్ట పరిహారం, భూమి లెక్కింపు ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తీసుకు రావాలని రైతులు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పైలా రామారావు, సర్పంచ్ వేపాడ సోమినాయుడు, జెడ్పీటీసీ గేదెల సత్య నారాయణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.మహలక్ష్మి నాయుడు, మాజీ ఎంపీపీ గండి దేముడు, దొడ్డి ప్రకాష్, గవర అప్పారావు, బంగారునాయుడు, బుచ్చిరాజు, రామకృష్ణ, మెపాడ గంగరాజు, కె.శ్రీనువాసరావు, ఎం.సూర్య నారాయణ, పల్ల తాతారావు, శరగడం శంకర్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరీశునికి వెండి తిరునామం విరాళం

### నిత్యాన్నదానప్రసాదంకు రూ.1లక్ష విరాళం





సింహాచలం : సింహాద్రినాధునికి 900గ్రాముల బరువుగల వెండి తిరు నామమును ఒడిస్సా భక్తుడు దాసుడు విరాళంగా సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ కు అందజేశారు. అదేవిధంగా స్వామివారి నిత్యాన్న ప్రసాదకు విశాఖనగరం,కురుపాం మార్కెట్ కు చెందిన చెరుకు గున్నేశ్వరరావు దంపతులు రూ. 1,00,001 లు విరాళంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ కు చెక్కును అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం , వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని ఓప్రకటనలో అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్న దానం నిర్వహించటం జరుగుతుంది.

దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్ కు సంప్రదించవచ్చు లేదంటే నేరుగా మమ్మల్ని అంటే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కార్య నిర్వాహణాకారి కోడూరి అచ్చుత రామ చంద్రమోహన్ కోరారు.

### ఒకే టీకాతో
## రెండు వ్యాధుల నివారణ
### భాష్యంలో తట్టు-రుబెల్లా వ్యాక్సినేషన్



విశాఖపట్నం : తల్లిదండ్రులు ప్రతిఒక్కరూ కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలని కళా ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ పి.వి. రమణమూర్తి కోరారు. మంగళవారం ద్వారకా నగర్ భాష్యం పాఠశాలలో వందలాది మంది విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళా ఆసుపత్రి ఛైర్మన్ పి.వి. రమణ మూర్తి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ పి.వి. రమణమూర్తి టీకా వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించుకోవచ్చునన్నారు. జ్వరం, ఇతర వ్యాధులుంటే మాత్రం ఈ టీకాను వేయించ వద్దని డాక్టర్ సూచించారు. వి.జె.ఎఫ్. అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఇటువంటి సామాజిక కార్యక్రమాలు నిర్వ హిస్తున్న భాష్యం సంస్థలను అభినందించారు.

పేద విద్యార్థులకు తమవంతు సాయం అందించాలని, నిరుపేద జర్నలిస్టుల పిల్లలకు తమ వంతు చేయూతనివ్వాలని కోరారు.

కార్య క్రమంలో భాష్యం జోనల్ ఇన్‌ఛార్జ్ సత్యం, ద్వారకానగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, హెచ్.ఎం. రాధికాంబ, సతీష్ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గ్యాస్ సిలిండర్‌పై
## ప్రతినెల రూ.4 పెంపు ప్రతిపాదన రద్దు చేయాలి

విశాఖపట్నం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బరితెగించింది. ఏకంగా ప్రతినెలా 4రు॥లు చొప్పును గ్యాస్ సిలిండర్ ధర పెంచాలని మోడీ ప్రభుత్వం ఈరోజు నిర్ణయం తీసుకుంది. ఈ చర్యను సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే ఈ చర్యను ఉపసంహరించాలని రేపు విశాఖ నగర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు జరపాలని పిలుపునిస్తుంది.

అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతున్న నేపద్యంలో గ్యాస్ ధర తగ్గించాల్సిందిపోయి ప్రతినెలా 4రు॥లు పెంచడం అన్యాయం. ఈ చర్యల ద్వారా సిలిండర్‌పై ఉన్న సబ్సిడీని పూర్తిగా ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### నేడు నగర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు

పెట్రోల్, డీజిల్‌ను కూడా జిఎస్‌టి పరిధిలోకి తీసుకురాకుండా బిజెపి కుట్రకు పాల్పడింది. ఈ చర్యలన్నీ సామాన్య ప్రజలపై భారీ వడ్డన చేసి ఖజానా నింపుకునేందుకు చర్యలు చేపట్టింది. ఈ చర్యలు పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర హానీ చేస్తాయి. గ్యాస్ ధర పెంపుపై చంద్రబాబు నాయుడు మౌనం వహించటం సరైంది కాదు. తక్షణం స్పందించి పెంచిన ధరలను రద్దు చేసేలా చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

# విజయభాను

## సంపాదకీయం

### జాతీయ సమైక్యత బలపడాలి

బీజేపీ ఇంకా వాఘేలా, నితీశ్ వంటి నాయకులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడవలసి వస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా దీర్ఘకాలం దేశాన్ని పాలించడం ఇక ముందు ఏ జాతీయ పక్షానికి సులభం కాదు. కాంగ్రెస్ బలహీనపడితే ఆ శూన్యాన్ని ప్రాంతీయపక్షాలు భర్తీ చేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు తమ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. ప్రాంతీయ స్పృహను సరైన కోణంలో అర్థం చేసుకోవాలే తప్ప, జాతీయ సమైక్యతకు వ్యతిరేకమైనదిగా ముద్ర వేయకూడదు. భవిష్యత్తులో ప్రాంతీయ అస్తిత్వ భావనలు ఇంకా బలంగా వినబడవచ్చు. ఈ భిన్నస్వరాలను ఎంతగా ఆస్వాదిస్తే, జాతీయ సమైక్యత అంతగా బలపడుతుంది. సార్వత్రిక ఎన్నికలు ఇంకా రెండేండ్లు కూడా లేకపోవడంతో, వివిధ రాష్ట్రాలలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. బీహార్‌లో రాతోరాత్ యూపీఏ ప్రభుత్వం కూలిపోయి తెల్లారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డది. గుజరాత్‌లో పటీదార్ల ఆందోళన మొదలుకొని అనేక కారణాలు బీజేపీ వ్యతిరేక పరిస్థితిని సృష్టించడంతో కాంగ్రెస్ లాభపడుతుందనే అభిప్రాయం ఉండేది. కానీ కాంగ్రెస్ పార్టీకి శంకర్ సింగ్ వాఘేలా రాజీనామా చేసి కొత్త పార్టీ పెట్టుకున్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్‌కు మళ్ళకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గుజరాత్‌లో బీజేపీ తెరచాటు రాజకీయం ఎంత జోరుగా నడుస్తున్నదో రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా వెల్లడైంది. యూపీ, బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలలో బీజేపీ బలంగా ఉన్నది కనుక పావులు కదుపడం, ఆట కట్టడం తేలిక. కానీ అదే ఆట హిందీయేతర రాష్ట్రాలలో చెల్లుబాటవుతుందా అనేది సందేహమే. ప్రత్యేకించి దక్షిణాదిన అడుగు పెట్టడం, నిలదొక్కుకోవడం అంత సులభం కాదని తమిళనాడు పరిణామాలు గమనిస్తే అర్థమవుతుంది. జయలలిత మరణం తరువాత, అక్కడి రాజకీయాలను ప్రభావితం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నది. కానీ బహిరంగంగా బయట పడటానికి సాహసించడం లేదు. ఏదో ఒక తమిళ రాజకీయపక్షాన్ని ముందు పెట్టుకొని మాత్రమే వ్యవహరిస్తున్నది. బీజేపీ రజనీకాంత్‌ను చేర్చుకొని కొన్ని చిన్నాచితక పార్టీలను కూడ గట్టి పోటీ లో నిలుస్తుందనే ఊహాగానాలు వినిపించాయి. కానీ ఈ ప్రయోగం విజయవంతం అవుతుందనే ధీమా బీజేపీలో, రజనీకాంత్‌లో కనిపించడం లేదు. డీఎంకేకు సన్నిహితంగా వ్యవహరిస్తున్న మరో సూపర్‌స్టార్ కమల్ హాసన్ ఇప్పట్లో ఏ నటుడూ (తానూ, రజనీకాంత్) రాజకీయాల్లో ప్రవేశించడానికి తగిన పరిస్థితులు లేవని తేల్చి చెప్పారు. తమిళనాడులో 1967 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం దేశ రాజకీయాలలో చరిత్రాత్మక ఘటనగా చెప్పుకోవచ్చు. ఐదు దశాబ్దాల తరువాత జాతీయ రాజకీయపక్షాలకు ఉన్న పరిమితులు, ప్రాంతీయ పార్టీలకున్న అనుకూలత మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. తమిళ ప్రజల ముందుకు ఇప్పటికీ బీజేపీ ధైర్యంగా వెళ్ళలేకపోతున్నది. భారతీయ సమాజం ఏకశిలా స్వరూపం అనే మౌలిక భావనతో బీజేపీ ముందు కుపోతే, బహుళత్వ సమాజం నుంచి సవాళ్ళు ఎదురవుతయి. ఇప్పుడు కర్ణాటక లో ఇదే పరిస్థితి ఏర్పడ్డది. వచ్చే ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని, తమ గెలుపు ఖాయమని బీజేపీ ఇప్పటివరకు భావించింది. కర్ణాటక జనాభాలో 20 శాతానికి పైగా ఉన్న లింగాయతులు బీజేపీ వైపు ఉండటం ఆ పార్టీ పెద్దల ఆత్మవిశ్వాసానికి కారణం. కానీ హటాత్తుగా కర్ణాటక రాజకీయ చిత్రం మారిపోయింది. లింగాయతులు తమను హిందువుల్లో భాగంగా కాకుండా, ప్రత్యేక మతం గా గుర్తించాలని కోరుతున్నారు. 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు కుల వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకం గా ఉద్యమించిన నేపథ్యంలో ఆయనను అనుసరించిన వారే లింగాయతులు. వైదిక మత శాఖలలో ఒకటైన వీర శైవానికి తమకు సంబంధం లేదని వీరు అంటున్నారు. సిక్కు, జైనం మాదిరిగా వైదిక విశ్వాసాలకు తమ మతం భిన్నమైనదని లింగాయత పీఠాధిపతులు అంటున్నారు. ఇటీవల బీదర్‌లో జరిపిన లింగాయత మహాసభకు రెండు లక్షల మంది హాజరయ్యారు. వీరి డిమాండ్లను కేంద్రానికి పం పిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంటున్నారు. దీనివల్ల లింగాయతుల మద్దతుపై ఆశ పెట్టుకున్న బీజేపీ ఇరుకున పడ్డది. భారతీయ సమాజంలో భిన్నత్వం ఎక్కువ కనుక ఉదారవాద స్వభావం కలిగి ఉంటుంది. లౌకిక ప్రజాస్వామ్య భావజాలం కూడా పాతుకుపోయి ఉన్నది. కాంగ్రెస్ పార్టీ ఉదారవాద ప్రజాస్వామిక స్వభావం కలిగి ఉండటం వల్లనే ఇం తకాలం నిలబడగలిగింది. సంక్షేమ పథకాలు, స్వావలంబన విధానాలు ఆ పార్టీ ఆర్థిక దృక్పథాన్ని ఇచ్చాయి.

## హాంకాంగ్ టైకూన్‌ను దాటేసిన ముఖేష్ అంబానీ



న్యూఢిల్లీ : రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ మరో సంచలన రికార్డును కొట్టేశారు. హాంకాంగ్ వ్యాపార దిగ్గజం లి కా-షింగ్‌ను అధిగమించేసి, ఆసియాలోనే రెండో అత్యధిక ధనవంతుడిగా నిలిచారు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి చైర్మన్ అయిన ముఖేష్ అంబానీ సంపదకు ఈ ఏడాది మరో 12.1 బిలియన్ డాలర్లు అంటే సమారు రూ.77,000 కోట్లు కలిసినట్టు బ్లూమ్‌బర్గ్ బిలీనియర్స్ ఇండెక్స్ రిపోర్టు చేసింది. ఆయిల్ నుంచి టెలికాం వరకు ముఖేష్ నిర్వహిస్తున్న కంపెనీల షేర్లు మార్కెట్‌లో రికార్డులు సృష్టిస్తుడటంతో ఆయన సంపద ఈ మేర ఎగిసినట్టు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అంబానీ ఇటీవలే మొబైల్ మార్కెట్‌లో సంచలనాలు సృష్టించడానికి జీరోకే జియో ఫోన్‌ను లాంచ్ చేశారు. దీంతో ఆయన మార్కెట్‌ను మరింత విస్తరించనున్నారని తెలిసింది.

గతేడాది సెప్టెంబర్‌లో లాంచ్‌చేసిన టెలికాం బిజినెస్‌ల నుంచి ఇంకా ఆయన, ఆయన షేర్ హోల్డర్స్ లాభాలను ఆర్జించాల్సి ఉంది.

2012 మార్చి నుంచి గ్రూప్ రుణాలు మూడింతలు అయినట్టు కూడా తెలిసింది. అయితే ఆయన 90 శాతం రెవెన్యూలు రిఫైనింగ్, పెట్రోకెమికల్ యూనిట్లు, రిటైల్, మీడియా, ఎనర్జీ నుంచి వస్తుండటంతో రిలయన్స్ అధినేత ముఖేష్ తన సంపదను భారీగానే పెంచుకుంటున్నారు. పెరుగుతున్న రుణాలపై మాత్రం స్పందించడానికి రిలయన్స్ అధికార ప్రతినిధి నిరాకరించారు. 2016లో బ్లూమ్‌బర్గ్ బిలీనియర్ ఇండెక్స్‌లో 29వ స్థానంలో ఉన్న ముఖేష్ అంబానీ ప్రస్తుతం 34.8 బిలియన్ల డాలర్లతో 19 స్థానానికి చేరుకున్నారు.

రిఫైనింగ్, పెట్రోకెమికల్స్ లో పెడుతున్న పెట్టుబడులతో ప్రస్తుత ఏడాది రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి భారీగానే లాభాలు రానున్నట్టు ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ అనాలిస్ట్ విశాల్ కుల్‌కర్ణి చెప్పారు. 2019 మార్చి వరకు ఈ వ్యాపారాల నుంచి ఆపరేటింగ్ లాభాలు 50 శాతం పెరుగనున్నట్టు చెప్పారు. జియో నుంచి 1 బిలియన్ డాలర్ల ఆపరేటింగ్ లాభాలు ఆర్జించి, వచ్చే ఏడాది వీటిని మూడింతలు చేసుకోనున్నట్టు అంచనావేస్తున్నారు.

## ఐఫోన్లకు ఆ కీబోర్డును తీసేస్తున్నాం..

శాన్‌ఫ్రాన్సిస్కో : టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఐఫోన్ యూజర్లు వాడుతున్న విండోస్ ఫోన్ కీబోర్డును యాప్ స్టోర్ నుంచి తొలగిస్తున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. స్విఫ్ట్‌కీ కీబోర్డును ఐఫోన్ యూజర్లు వాడేలా ప్రోత్సహించడానికి, వీటి డౌన్‌లోడ్స్‌ను పెంచడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు మైక్రోసాఫ్ట్ తెలిపింది. యాప్ స్టోర్ నుంచి స్విఫ్ట్‌కీ కీబోర్డు డౌన్‌లోడ్లను పెంచాలని తాము చూస్తున్నామని, స్విఫ్ట్‌కీ కోసం కొత్త కొత్త ఫీచర్లను తీసుకురావడానికి ప్రొడక్ట్ టీమ్ ఎంతో శ్రమిస్తోందని మైక్రోసాఫ్ట్ గ్యారేజ్ పేజ్‌లో పేర్కొంది. ఎప్పడికప్పుడూ ఈ కీబోర్డులో అప్‌డేట్లను తీసుకొస్తున్నట్టు తెలిపింది.

మైక్రోసాఫ్ట్ ఇప్పటికే పలు ఐఓఎస్ కీబోర్డులనూ టెస్ట్ చేసింది. సంప్రదాయిక లేఅవుట్‌తో స్వైప్-స్టయిల్ కీబోర్డును ఈ కీబోర్డు ఆఫర్ చేస్తోంది. తొలుత దీన్ని ఉచిత యాప్‌గా గతేడాది లాంచ్ చేశారు.


కొత్త సెర్చ్, ప్రిడిక్షన్ ఫీచర్లతో, ఇంకా 3డీ టచ్‌తో తర్వాత అప్‌డేట్ చేశారు. ఆటోమేటిక్‌గా తమ రాత స్టయిల్ అంటే మీరు ఎక్కువగా వాడే ఎమోజీలు, పదాలు, ఎలాంటి టైపింగ్‌ను మీరు ఇష్టపడతారు వంటి వాటిని అర్థంచేసుకోవడానికి స్విఫ్ట్‌కీ కీబోర్డు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తోంది. ఈ కీబోర్డు ప్రస్తుతం గూగుల్ జీబోర్డు కీబోర్డు, ఇతర ఐఓఎస్, ఆండ్రాయిడ్ కీబోర్డులకు గట్టిపోటీ ఇస్తోంది.

## విష్ణుకి సాయపడినందుకు థ్యాంక్స్: మోహన్‌బాబు

హైదరాబాద్: మలేషియాలో ఆచారి అమెరికా యాత్ర చిత్రీకరణ జరుగుతుండగా హీరో మంచు విష్ణు గాయపడిన సంగతి తెలిసిందే. బైక్‌పై నుంచి కింద పడటంతో ఆయనకు గాయాలయ్యాయి. ప్రస్తుతం విష్ణు అక్కడి స్థానిక ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయన తండ్రి మోహన్‌బాబు.. సకాలంలో సాయం చేసి విష్ణుకి మెరుగైన చికిత్స అందించేలా చేసిన మలేషియా డిప్యూటీ మంత్రి ఎస్.కె. దేవమణికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివారం యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో మంచు విష్ణు ద్విచక్రవాహనంపై నుంచి కిందపడిపోయారు. మెడ, భుజంపై గాయాలు కావడంతో ఆయన్ని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. విష్ణుకి చిన్నపాటి గాయాలయ్యాయని, కంగారుపడాల్సిన అవసరమేమీ లేదని చికిత్స అందించిన వైద్యులు తెలిపారు.

## చైనాను ముక్కలు చేయనిచ్చేది లేదు : జీ జిన్‌పింగ్



న్యూఢిల్లీ : చైనా ఏ విషయంలోనూ రాజీపడబోదని ఆ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ చెప్పారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ 90వ వ్యవస్థాపక దినోత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సార్వభౌమాధికారం, భద్రత లేదా అభివృద్ధి ప్రయోజనాలు వంటి అంశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదన్నారు. చైనీయులు శాంతిని ప్రేమిస్తారన్నారు. దాడి చేయాలని కానీ, విస్తరించుకోవాలని కానీ కోరుకోబోరన్నారు.

అన్ని దండయాత్రలను ఓడించగలిగే నమ్మకం తమకు ఉందన్నారు. వ్యక్తులు లేదా వ్యవస్థ లేదా రాజకీయ పార్టీలు చైనా భూభాగంలోని ఏ ప్రాంతాన్నయినా, ఏ సమయంలోనైనా విడదీసేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు.

## టీవీ నటుడు మనోజ్ భార్య ఆత్మహత్య

న్యూఢిల్లీ: సబ్ టీవీకి చెందిన ప్రముఖ నటుడు మనోజ్ గోయల్ భార్య నీలిమా గోయల్ ఆత్మహత్య చేసుకుంది. మీడియాకు లభించిన వివరాల ప్రకారం మనోజ్ తన కుటుంబంతో పాటు ముంబైలోని కాందీవలీలో గల లోఖండ్‌వాలా ప్రాంతంలో ఉంటున్నాడు.

మనోజ్ దంపతులకు ఒక కుమార్తె. ఈ ఘటన జరిగిన సమయంలో మనోజ్ షటింగ్‌లో ఉండగా, కుమార్తె ట్యూషన్‌కు వెళ్లింది. మనోజ్ తల్లి ప్రతీరోజూ కోడలు నీలిమతో ఫోన్‌లో మాట్లాడుతుంటుంది. అయితే ఈ ఘటన జరిగిన రోజు మనోజ్ తల్లి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ కోడలు రిసీవ్ చేసుకోలేదు. దీంతో ఆమె మనోజ్ ఇంటికివచ్చి తలుపు కొట్టింది . ఎంతసేపటికీ సమాధానం రాకపోవడంతో ఆమె డూప్లికేట్ తాళం సహాయంతో తలుపు తెరిచింది. లోపల నీలిమ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న దృశ్యం కనిపించింది. ఆత్మహత్య చేసుకునే ముందు నీలిమ ఒక సూసైడ్ లెటర్ రాసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మీడియాకు వివరాలు వెల్లడించారు. నీలిమ తన సూసైడ్ నోట్‌లో తన మృతికి ఎవరూ కారకులు కారని పేర్కొంది. మనోజ్ పలు టీవీ సీరియళ్లతో పాటు బంటీ ఔర్ బబ్లీ, కంపెనీ, బ్లాక్ తదితర బాలీవుడ్ చిత్రాల్లో నటించారు.

## సమయం (కవి)

### 'కే.జి.హెచ్'

లాలి - లాలి - లాలి - లాలిజోలాలి
లోలి - లోలి - లోలి - లోజోలోలి
జోలపాట పాడేరు
డాక్టర్లే - దేవుళ్లుగా!
నర్సులే - దేవతలుగా!
సపర్యాయాలు చేసేరు
ప్రపదగణములేల్లగా!
అది రోగాలయం కాదు
అది రోగుల దేవాలయమే!
కన్పించే దేవుళ్లు
మాట్లాడే దేవుళ్లు
మానవసేవే పరమార్థమన్న
మానసౌభ్రాతృత్వమున్న
నిజరూపమున్న - మానవదేవుళ్లు
కన్పిస్తున్నారు - అక్కడ
అక్కడ విడ్చి ఇంటికి రాబుద్ధి వేయదు
ఏ రోగికైనా ...॥లాలి॥
బాగు చేసి - బోదపర్చి ఇంటికి
పంపిస్తుంటారు - ఆ, దేవుళ్లైన డాక్టర్లు
బ్రతుకు కంటే గొప్పదా!... చావు
కాదే!... కొన్ని సం॥రాలు ఆకలిని - రోగాలను
ఎదుర్కొని బ్రతకాలి
ఈ నరక యాతన కన్నా!
చావే మేలు అనుకుంటాడు
ఏ రోగియైనా!
కన్నీటితో ముగిసిపోతుంది ఓ క్షణంలో
నీ శకం
నీవు చావాలన్నా!... నీ వెనుక వాళ్లు
చావనివ్వరు - ఓ క్షణములో
బ్రతకాలని ఆ, దేవుళ్లను - దేవతలను
మొక్కుకుంటారు - వాళ్ల స్వార్థానికై ॥లాలి॥
నీ కర్మఫలాలు ఎంతవరకో!
అంతవరకూ - అనుభవించాలిగా! ఇక్కడని
బాగు చేస్తూ - బోధపరుస్తూ;
నీ చావుకు అడ్డు తగులుతుంటారు ఆ దేవుళ్లు - ఆ, దేవతలు
లేకుంటే పై లోకం పోతావు
గేటు లోపల ఉన్నంతవరకే
నిషేధాజ్ఞలకు లోబడి ఉంటావు
గేటు బైటకొస్తే నిషాలకు బానిసవౌతావు
మన దేశములో - ఈ దుస్థతి మారేదెన్నడో! ...॥లాలి॥

... కవిత రచన
యల్.సిద్ధు
సెల్ నెం : 7702977293

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : దశమి మ. 2.28
అనూరాధ సా. 4.33 వ.రా. 10.44ల 12.30

బుధవారం
02-08-2017

**మేషం** : భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు.. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాట పడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థి స్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురు కుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంప తులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



### సంకీర్తన

భారత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మథనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం దేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

SVR గోల్డ్ లోన్స్
మీ బంగారాన్ని బ్యాంక్/ప్రైవేటు సంస్థలలో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును.
Contact No: 75696 87774

# ధర్మసాగరం పాఠశాలను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రయత్నం

## ఎంపీపీ సుకల రమణమ్మ



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం ధర్మసాగరం పాఠశాలను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రయత్నం చేస్తానని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. మంగళవారం పాఠశాలలోని ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి మెమోంటోలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్, కస్తూర్బాలతో పోటీ పడి గ్రామీణుల విద్యార్థులు చక్కని విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ధర్మసాగరంలో చదివిన పిల్లలకు వేములపూడి, పెదబడ్డేపల్లి తదితర గ్రామాల్లో పాఠశాలల్లో మంచి పేరు లభిస్తుందన్నారు. ధర్మసాగరం నుంచి పౌజియా, విజయలక్ష్మి, మోహన రావు ఉపాధ్యాయులకు సన్మానం చేశామన్నారు. వీరి స్థానంలో ఆరుగురు ఉపాధ్యాయులు వేరో చేట నుంచి బదిలీపై వస్తున్నారన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు తామ స్థోమ తకు తగ్గట్టుగా విద్యార్థులు కూడా బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రామకృష్ణతో పాటు స్వాతి, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పల నాయుడు పాల్గొన్నారు.

# తట్టు, రుబెల్లాల నుండి తమ పిల్లలను సంరక్షించుకోవాలి



తాడికొండ : మండల కేంద్రమైన తాడికొండ మండలంలోని యస్‌వివి హైస్కూల్ నందు "మజిల్స్ మరియు రుబెల్లా" టీకా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ వడ్లమూడి పూర్ణచందర్‌రావు మంగళ వారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాను ప్రజలు తమ పిల్లలకు వేసి సహకరించి తట్టు,రుబెల్లాల నుండి తమ పిల్లలను సంరక్షించుకోవాలని కోరారు. పొన్నెకల్లు పిహెచ్‌సి వైద్యాధికారి డా॥ దుర్గాశైలజ మాట్లాడుతూ 10నెలల నుండి 15సం॥లు వయస్సు గలిగిన బాలబాలికలకు తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించుటకు తట్టు, రుబెల్లా వాక్సిన్‌ను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిడిపివో టి శ్రీదేవి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలా,తాడికొండ యమ్‌పిపి షేక్ రిజ్వానా,తాడికొండ గ్రామ సర్పంచ్ నూతక్కి నవీన్‌కుమార్, యస్‌విివి హైస్కూల్ హెచ్ ఎమ్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి భూపంపిణీ ద్వారానే సాధ్యం




గాజువాక: దళితుల అభివృద్ధి భూపంపిణీద్వారానే సాధ్యమని దళిత రత్న పాల్తేతి పెంటారావు స్పష్టం చేసారు. మంగళవారం ఉక్కునగర్ సెక్టర్-6లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూస్వామ్యులు దళితులను ఎదగకుండా అణచి వేతకు గురి చేస్తున్నారని అన్నారు. దళితులపై జరుగు ఏదాడులైన అందుకు కారణం ఉత్పత్తి కారకమైన భూమిపై హక్కులేక పోవడం, దళితులపై దాడులు చేసిన వారందరూ భూస్వామ్య పెత్తం దారి ఆదిపత్యకులేనని అన్నారు. కారంచేడులో కమ్మ, చుండూరులో రెడ్డి, లక్ష్మీపేటలో తూర్పు కాపు, ఇప్పుడు గరుగుపర్రులో సాంఘిక వెలికి కూడా కారణం భూస్వామ్య వర్గాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. విత్తనం నాటలేరు, గాబు తీయలేరు, కోత కోయలేరు, నూర్పునూర్చలేరు కాని గారగాయల్లాగ పుష్టిగా ఉంటారు. శ్రమజీవులకు రక్షణ కల్పించవలసిన పాలకులు చౌకబారు నినాదాలతో అమాయ ప్రజలనుమోసం చేస్తూ ఓట్లుదండుకొని అధికారాన్ని చెలాయిస్తున్నారని విమర్శించారు.

ఇటువంటి విధానాలకు చరమగీతం పాడి, దున్నేంచేవాడికి కాకుండా దున్నేవాడికి భూమిపై హక్కు కల్గిననాడే నిజమైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

భూమిని పంచిననాడే, దళితుల అభివృద్ధికి నిజమైన చర్యలు చేపట్టిననాడే, దాడులు అరికట్టినప్పుడే దళితులు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేన నాయకురాలు నక్కెల్ల నాగమణి, రాష్ట్ర మహిళా ప్రతినిధి చింతాడ సూర్యం, సిటీ కన్వీనర్ గొల్లమాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రేకులు పంపిణీ



విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డి సమకూర్చిన సిఎస్ఆర్ నిధులతో 67వవార్డు పరిధిలోని బుచ్చిరాజు పాలెం, బాజీ జంక్షన్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో మంగళవారం లబ్ధిదారులకు సిమెంట్ రేకు లను పంపిణీ చేశారు. ఈ ప్రాంతాల్లో హుదూద్ తుఫాన్ కారణంగా ఇల్లు దెబ్బతిన్న వారిని గుర్తించి 1450 రేకులను అందజేశారు.

మంగళవారం జరిగిన పంపిణీ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు ప్రసంగిస్తూ...

హుదూద్ తుఫాన్ బాధితులకు వివిధ రూపాల్లో సహాయాన్ని అందజేసిన టి.సుబ్బరామిరెడ్డి దెబ్బతిన్న ఇళ్లకు సిమెంట్ రేకులు అంద జేయడానికి నిధులు సమ కూర్చడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, టిఎస్సార్ కార్యదర్శి ఎస్.కె.భాషా, టిఎస్సార్ సేవా పీఠం సమన్వయకర్త ప్రభాకర్‌వర్మ, ప్రకాష్‌రెడ్డి, డి.సత్య నారాయణరెడ్డి, గొంతెన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ, దొండపర్తి, శ్రీసూర్య జంక్షన్ దగ్గర పరదేశమ్మ గుడి వద్ద మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. క్రికెట్ కిట్టు కొనుక్కొని సాధన ప్రారంభించాలని రూ.3వేలు ఆర్థిక సహాయం క్రికెటర్లకు అందజేశారు. కృషి, పట్టుదలతో సాధన చేసి దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా నిలవాలని ఆక్షాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, 15వవార్డు, 31వవార్డు, 44వవార్డు కార్యకర్తలు పాల్గొన్నారు. అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, వీరారావు బుజ్జి, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

15,17,18 వార్డులలో

# జోనల్ కమిషనర్ పర్యటన



భీమునిపట్నం: జోనల్ ఏరియా 15,17,18 వార్డులలో జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు పర్యటించారు. 17,18 వార్డులలో వున్న రోడ్లు మరియు కాలువలపై అధ్వానంగా వున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఎఐ స్నేహకి చెప్పారు. 15వవార్డులో సామా జిక మరుగుదొడ్డిని పరిశీలించారు. ఇందులో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో

# తల్లి పాలు వారోత్సవాలు



భీమునిపట్నం: భీమిలిలో గల ఎగువపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు ఈనెల 1నుంచి 8వ తేదీ వరకు జరుగుతాయని సూపర్‌వైజర్ నాగేశ్వరి తెలిపారు. ఆమె తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అక్కడికి వచ్చిన తల్లులకు వివరించారు. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు కె.సుస్మిత, కె.వి.కామేశ్వరి, బి.శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంగళగౌరి వ్రతం

తాడికొండ : మండల కేంద్రమైన తాడికొండలోని శ్రీ గిరీశ్వర స్వామి వారి ఆలయం నందు తాడికొండ భవానిపీఠ ఆధ్వర్యంలో మంగళవారం "శ్రావణ మంగళవారాన్ని" పురస్కరించుకొని సామూహిక మంగళగౌరి వ్రతం,విశేష పూజలు అత్యంత వైభవో పేతంగా జరిగాయి.ఈ సందర్భంగా భవానిపీఠ వ్యవస్థాపకులు కొల్లిపర నాగకోటేశ్వర శర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు అత్యంత విశిష్టత విలువలు కలిగి ఉన్నా యన్నారు. శ్రావణ మాసం రెండవ మంగళవారం స్త్రీల సౌభాగ్యాన్ని కాపాడే సర్వమంగళం అయిన పార్వతిని ప్రార్థించి వ్రతమా చరించుటకు వలన సౌభాగ్యాలు చేకూరతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లం రోజారాణి, చింతాడ స్వాతిప్రసాద్, దుర్గా శ్రీలత, మద్దినేని రమాదేవి, గుంటూరుకు చెందిన వీరారెడ్డి, దమ్మాలపాడుకు చెందిన డి.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఎమ్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

31వవార్డులో ఘనంగా

# కమలా నెహ్రూ జయంతి వేడుకలు


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం: ఘనంగా కమాలా నెహ్రూ జయంతి 31వ వార్డులో ఘనంగా జరిగింది. నాటి నాయకుల చరిత్ర భావితరాల వారికి తెలిసేవిధంగా కార్యక్రమాలు చేస్తున్నామని నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ తల్లి శ్రీమతి కమాలా నెహ్రూ జయంతి సందర్భంగా సోమవారం 31వ వార్డు రైల్వే న్యూకాలనీ కమలా నెహ్రూ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలుగా నిలిచినవారికి మంగళవారం బహుమతులు ప్రదానం చేసి కమలానెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాటి నాయకులు త్యాగాలను నేటి తరంవారికి తెలిసేవిధంగా ప్రతి ఒక్కరూ కార్యక్రమాలు నిర్వహిస్తే వారి త్యాగాలకు సార్థకత ఏర్పడుతుందని అన్నారు. జాతీయ నాయకుల జయంతి, వర్ధంతిల సందర్భంగా వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా వార్డులో ఉన్న పాఠశాలల్లో చిత్రలేఖనం, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించి వారి సృజనాత్మకతను వెలికితీయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పోటీలల్లో మొత్తం 73 మంది పాల్గొనగా జూనియర్‌సీనియర్ , సీనియర్ విభాగానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గోపాల్‌రెడ్డి అందజేశారు. 67 మంది విద్యార్థినిలకు కన్సలేషన్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపా ధ్యాయులు గాయత్రి, పద్మ, షన్ముఖి, భారతి, ధనుంజయ నాయుడు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌ఫోర్స్‌లో నియామకాల ర్యాలీకి శిక్షణ

నెల్లూరు : భారత వైమానిక దళంలో సెంట్రల్ ఎయిర్‌మెన్ సెలెక్షన్ బోర్డు ఆధ్వర్యంలో గ్రూప్ వై ఐఏఎఫ్(ఎస్) ట్రేడ్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కమాండో విభాగంలో నియామ కాలకు సెప్టెంబర్ 9 నుంచి 12వ తేదీ వరకు విజయవాడలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని సెట్వెల్ సీఈవో సుబ్రమణ్యం ఓ ప్రకటనలో తెలిపారు.

IN THE HONOURABLE COURT OF 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
O.S.1157/14

Between
Guardian Investments a partnership firm,
Represented by its Managing partner, V.Rajanikanth ...Plaintiff
And
Patila Venkata Krishna Murali and
Sampathy Neeraj Kumar ...Defendants

NOTICE

To,
DEFENDANT NO.1
Patila Venkata Krishna Murali
S/o.P.C.H.Ramana, aged 45 years
Residing at Flat No-402, Trishul Residency
Akkayyapalem, Visakhapatnam-530016.

Please take notice that the above suit was filed by plaintiff against you for recovery of an amount of **Rs.6,23,100/-** with subsequent interest and costs and the same is posted **03-08-2017** for your appearance either in person or through an advocate on the above date at **10.30 A.M.** before the Honourable 1st Additional Senior Civil Judge Court at Visakhapatnam failing which the matter will be decided in your absence.

27-07-2017
Visakhapatnam

B.KUSUMASREE
V.ANURADHA
Advocates
D.No.9-41-19/5
Neha Enclave
Pithapuram Colony
Visakhapatnam.

కడుపునొప్పి తాళలేక

# విద్యార్థిని మృతి

డుంబ్రిగుడ: డుంబ్రిగుడ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బురిడి బుజ్జి (12) కి పాఠశాలలో తీవ్రంగా కడుపు నొప్పి రావడంతో బాధపడింది. వెంటనే విద్యార్థిని ప్రథమ చికిత్స నిమిత్తం పాఠశాల సిబ్బంది 108కి ఫోన్ చేసి రప్పించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తదుపరి చికిత్స కోసం విశాఖలో గల కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా ఆమె మృతిచెందింది. బుజ్జి మృతికి కుటుంబ సభ్యులలో తీవ్ర విషాదం నెలకొంది. విద్యార్థి మృతిపట్ల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు స్కూలు, హాస్టల్ భవనాన్ని తనిఖీ చేసి పిల్లలకు తగిన ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఆమె కుటుంబానికి తగిన నష్టపరిహారం వెంటనే అందించ వలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ విషయంపై పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## గణేష్ పండగ నిర్వాహకులు నియమ నిబంధలను తప్పని సరిగా పాటించాలి

-మల్కాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇ.కేశవరావు



సింధియా: మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎటువంటి అటంకం జరగకుండా గణేష్ పండగ నిర్వాహకులు నియమాలను, తగు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని మల్కాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇ.కేశవరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈనెల 2వతేదీ సాయంత్రం 4గం.లకు వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గణేష్ పండగ నిర్వాహకులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు వారికి అవగాహన కలించడం జరుగుతుందని అన్నారు. అనుమతులు లేకుండా గణేష్ పండగలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. అందుకు సంబందించిన మొత్తం వివరాలు, నియ మాలు, నిబంధనలను తెల్పెకార్యక్రమంలో నిర్వాహకులు తప్పని సరిగా పాల్గొనాలని సూచించారు.

ప్రకటన

మా క్లయింటు, యానాం కాపురస్తులు, 8-1-91 నెంబరు గల యింటి నివాసస్థులు వి.సత్యానారాయణమూర్తిగారి భార్య వీరవేణి గారు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా!

షెడ్యూలు దాఖలా ఆస్థి పూర్వము పగడాలపేట కాపురస్తులు గేదెల అప్పలస్వామి గారి కుమారుడు పెదసత్తిరాజు మరియు వీరి కుమారుడు సత్యం గార్ల పూర్వార్జితపు ఆస్థియై వుండి వారి స్వాధీన అనుభవ హక్కు భుక్తములలో గల ఆస్థి అనిన్ని, దరిమిలా సదరాస్థిని తాళ్ళరేవు సబు రిజిస్ట్రారు వారి కార్యాలయమునందు 1494/86గా నెంబరు రిజిష్టరు కాబడిన, ది.30.04.1986వ తేదీన వ్రాయించిన క్రియ దస్తావేజు రీత్యా సంగాడి వెంకట సుబ్బారావుగారి కుమార్తె బేబీ గార్కి దఖలు పడి వారి యొక్క స్వాధీన సంపూర్ణ అనుభవహక్కు భుక్తములలో గలిగిన ఆస్థినిన్ని సదరాస్థిపై ఎటువంటి పేచీలు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు లావాదేవీలు పెండింగుగా లేవని చెపుతూ

సదరు 1494/86వ నెంబరు గల ఒరిజనలు దస్తావేజు 1996 తుఫానులో పోయినదని, అప్పటినుండి దొరకలేదని చెబుతూ అందుపై ఎటువంటి తనఖాలు హామీలు లేవని చెప్పగా, మా క్లయింటుకు సదరాస్థిని అమ్మజూపగా, మా క్లయింటు సదరు బేబీగారితో క్రియ అగ్రిమెంటు పొందియున్నారు. కనుక ఈ ప్రకటన ద్వారా సదరాస్థిపై యావత్తు క్లైమ్‌లు, నిల్చివున్న కోర్టు పేచీలు, తనఖా భాగభరణ బాధ్యతలు వగైరా లావాదేవీలు ఏమి ఉన్ననూ, అవి అన్నియు ఈ ప్రకటన తేదీ నుండి పది రోజులలోపు ఈ క్రింది నుదహరించిన చిరునామాకు తెలియచేయవలెనని, లేనియెడల పై విషయములు అన్నియు యదార్ధములని ధృవపరచుకొని మా క్లయింటు సదరు సంగాడి బేబిగారి నుండి షెడ్యూలు దాఖలా ఆస్థికి రిజిష్టరు క్రియ దస్తావేజును పొందగలరు. గడువు మీరిన పిదప వచ్చు ఆక్షేపణలు, అభ్యంతరములు పరిగణించబడవని గమనించగలరు.

షెడ్యూలు :
తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు సబు రిజిస్ట్రారులో చేరిన మల్లవరం పంచాయితీ మల్లవరం గ్రామ ఆయకట్టులో చేరిన జిరాయితీ భూమి స.నెం.622-5లో య.2.00 సెంట్లు లేక 0.810 హెక్టార్లు భూమికి హద్దులు
తూర్పు : అరదాడి గంగయ్యమ్మగారి భూమి
పడమర: చక్కా గంగాయమ్మగారి భూమి
ఉత్తరం : పుంత
దక్షిణం : జల్లరవా అలియాస్ డ్రైన్
సదరు హద్దుల మద్యస్థమైన య.2-00ట్లు వ్యవసాయ భూమి అందలి యావత్తు యీజిమెంటు హక్కులు మామూలు మార్గములు, నీటి వనరులు, అందలి సర్వం సహా.

మాజేటి నటరాజన్, అడ్వకేట్ - నోటరీ
రెసిడెన్స్ : 7-01-50, పైడికొండలవీధి,
యానాం - 533464
సెల్ నెం: 9866189003

# ఆసుపత్రిని పరిశీలించిన జిప్‌మేర్ బృందం



యానాం : కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమశాఖ ఆదేశాలమేరకు యానాంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిప్‌మేర్ బృందం పరిశీలించారు. మంగళవారం ఉదయం పుదుచ్చేరి నుండి యానాం రెండురోజుల పర్యటనకు విచ్చేసిన జిప్‌మేర్‌కు ఐదుగురు సభ్యుల బృందం యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులతో సమావేశమై జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞాన యంత్రాల ఏర్పాటుకు తీసుకోవలసిన అంశాలపై చర్చించారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించారు. దీనికి సంబంధించి బృందం ఒక నివేదికను తయారుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనున్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపి విభాగాన్ని పరిశీలించి దానిని ఆధునకీకరించేందుకు తీసుకోవలసిన అంశాలపై చర్చించనున్నారు. వీరి వెంట పుదుచ్చేరి వైద్య ఆరోగ్యశాఖ డైరెక్ట ర్ డాక్టర్ కె.వి. రామన్, జిప్‌మేర్ బృందం కార్డియాలిజి విభాగాధిపతి డాక్టర్ రాజు, న్యూరాలజీ ప్రొఫెసర్ జె. సెల్వరాజ్, న్యూరాల్జిస్ట్ ఆసోసియేట్ ప్రొఫెసర్ ఎఎస్ రమేష్, టెలీమెడిసిన్ విభాగాధిపతి ఆర్. కలై అరసన్, మైక్రోబైయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మోనికా రాజకుమారి, న్యూరాల్జి అసోసియేట్ ప్రొఫెసర్ వైభవ వాడ్వికర్, పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు, ఆసుపత్రి డిడి. డాక్టర్ టి. రవిశంకర్, ఎ.డి. కాశీ సత్యనారాయణ , డాక్టర్ ఆమిత్‌దాస్, డాక్టర్ రాజు, పట్టా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నిక

# నవీన్ ఎంపిక లాంఛనమే



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లాపరిషత్ నూతన అధ్యక్షని ఎన్నిక జిల్లా కేంద్రం కాకినాడ జిల్లా పరిషత్‌లో బుధవారం జరుగనుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధ్యక్ష ఎన్నిక జిల్లా యంత్రాంగం బుధవారం నిర్వహించనుంది. 23వ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ప్రస్తుతం ఇన్ చార్జి చైర్మన్ జ్యోతుల నవీన్ వ్యవహరిస్తున్నారు. చైర్మన్‌గా ఆయన పేరును తెలుగుదేశం ప్రతిపాధించగా నవీన్ ఎంపిక లాంభనంకానుంది. జిల్లా ప్రజాపరిషత్‌లో విలీన మండలాలలు కలుపుకొని సుమారు 60 జెడ్ పిటీసి స్థానాలు ఉండగా అధికార తెదేపాకు 45 స్ధానాలతో మెజారిటీలో ఉంది.కాగా వీరిలో 25 స్ధానాలలో మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే ప్రతిపక్ష వైఎస్ ఆర్‌సీపీ 15 స్థానాలు ఉండగా వీటిలో 8 స్ధనాలు మహిళలు ఉన్నారు. 2014లో అప్పటి సాధారణ ఎన్నికలలో జగ్గంపేట అసెంబ్లీ నుండి జ్యోతు నెహ్రూ వైఎస్‌ఆర్‌సిపి నుండి ఎమ్మెల్యేగా గెలుపొందగా, ఆయన తనయుడు జెడ్‌పిటీసిగా ఎన్నికయ్యారు. తదనంతర రాజకీయ పరిణామాలలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఆయన తనయుడు తెదెపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలో ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం జ్యోతుల నెహ్రూకు మంత్రి పదవికట్ట బెట్టాలని కోరారు. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో జ్యోతుల నెహ్రూకు స్థానం కల్పించలేక పోయిన చంద్రబాబు నవీన్‌కు చైర్మన్‌గా నియమించేందుకు పావులు కదిపారు. ఈ క్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్న పిగన్నవరం జెడ్‌పిటీసి నామనరాంబాబును రాజీనామాచేయించి గతనెల 28న జ్యోతుల నవీన్‌ను ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా జిల్లాపరిషత్ చైర్మన్‌గా జ్యోతుల నవీన్ ఎంపిక లాంఛన ప్రాయం కానుంది. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మిశ్రా ఎన్నికల ఏర్పాట్లు చేశారు. చేతులు పైకి ఎత్తించి ఛైర్మన్‌ను ఎన్నుకొనేవిధానంలో ఈ ఎన్నిక ఉంటుంది. జెడ్పి సిఇఒ కె.పద్మ వెల్లడించారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు.

## కార్మికుల సంక్షేమమే ధ్యేయం

విశాఖపట్నం : సంఘ కార్మికుల సక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు విశాఖ జిల్లా తాపీమేస్త్రీల సంఘం ఉపాధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు అన్నారు.స్థానిక తుని-పాయకరావుపేట శ్రీ సాయి శ్యామల తాపీ మేస్త్రీల సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో భవన నిర్మాణ బోర్డు నుంచి బాలింతలకు మంజూరైన నగదు ఒక్కొక్కరికీ 20 వేల రూపాయలు అందజేసారు. అలాగే ఇటీవల ప్రమాధంలో మృతి చెందిన సీతారాం పురం గ్రామానికి చెందిన సత్తిబాబుతో మరో ఇరు కుటుంబాలకు 80 వేల రూపాయల భీమా పరిహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదవశాతు కార్మికుడు మరణిస్తే అతని మీద ఆధారపడిన కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. అందు వలన ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటపుడు హెల్మట్ తప్పనిసరిగా ధరించటం తోపాటు రోడ్డు బద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో కూండ్రపు చిన్నారావు, గెడ్డమూరి బుజ్జి,మేకల సత్తిబాబుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉన్న బెల్టుషాపులు ఎత్తివెయ్యాలి



భీమిలిపట్నం : భీమిలి నియోజకవర్గ పద్మనాభం మండలం ఫాండ్రంగి గ్రామంలో శివాలయం, స్కూలుకి దగ్గరలో ప్రక్కనే బ్రాందీ షాపులు పెట్టడం వలన స్కూల్ పిల్లలు గుడిలుకి వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆబ్కారీ శాఖ వారు ఊరుకి చివరిలో బ్రాందీ షాపులుకి అనుమతి ఇవ్వాలని, గ్రామాల్లో ఉన్న బెల్టుషాపులు ఎత్తివెయ్యాలని డిమాండ్ చేస్తూ, పాండ్రంగి ఎక్స్ సర్పంచ్ దేముడు బాబు ఆధ్వర్యంలో భీమిలి ఆబ్కారి శాఖ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్‌కి భీమిలి నియోజకవర్గ వై.యెస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అక్కరమాని విజయనిర్మల వెంకటరావు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంజూరి అప్పారావు, సూరినారాయణ, 50 మంది మహిళలు పాల్గొన్నారు.

## పట్టా కమిటీ సభ్యులుగా గిడ్ల, మట్టపర్తి

యానాం :నియోజకవర్గ పట్టా కమిటీ నూతన కమిటీ సభ్యులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మట్టపర్తి సుబ్బారావును నియమిస్తు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. యానాంలో కొత్తగా ఇళ్ళపట్టాలు మంజూరు చేసేందుకు ప్రతిపాదించిన నూతన కమిటీలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, రెవెన్యూశాఖ డిప్యూటీ తహశీల్దార్ సైజూతోపాటు వీరు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఇప్పటి వరకు కమిటీ లేకపోవడంవలన ఇళ్ళపట్టాల మంజూరి, మార్పులకు ఈ కమిటీద్వారా సాధ్యమవుతుంది. గత సంవత్సర కాలంగా కమిటీ ఏర్పాటుకు కసరత్తులు చేపట్టి నేటికి పూర్తిఅయ్యింది. దీంతో పట్టాల మంజూరి ఊపుఅందు కుంటుందని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

## ఫ్యాక్టరీ నిర్మాణపనులు నిలిపివేయాలి

పెద్దాపురం : రంగంపేట మండలం మర్రిపూడిలో బయోమెడికల్ వ్యర్థాలు సుద్ధి చేసి గోదావరి బయో మేనేజ్‌మెంట్ పరిశ్రమలను నిర్మించవద్దంటు మండలంలోని సిబి దేవం గ్రామానికి చెందిన కె కాటమరాజు ఆర్డీవో విశ్వేశ్వరరావుకి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పరిశ్రమలను ఇక్కడ నిర్మించడం వలన పరిసరాలతోపాటు, చెరువులు పూర్తిగా కలుషితం అయ్యే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. సరిసర గ్రామాలైన ఆనూరు, కొండపల్లివాలు తిమ్మపురం, ఆర్‌బి పట్నం, తదితర గ్రామాలలో చెరువులు, పంటపొలాలు పాడైపోతాయని, కావున తక్షణం ఫ్యాక్టరీ నిర్మిణం నిలిపివేయాలని కోరారు. ఈ సమావేశంలో ధనబాబు, రాజయ్య, వి. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి పన్నెండు ఆర్జీలు

పెద్దాపురం : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణికి పన్నెడు దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో విశ్వేశ్వరరావు తెలిపారు. ఇళ్ళపట్టాల కోసం ఐదు ఆర్జీలు, పట్టాదార్‌పాస్ పుస్తకాల కోసం నాలుగు, సర్వేల కొరకు రెండు ఆర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఒకే టీకాతో తట్టు , రుబెల్లా దూరం



కాకినాడ : ఒకే టీకాతో తట్టు (మీజిల్స్), రుబెల్లా వంటి ఎన్నో వ్యాధులు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా కాకినాడ నగరంలో అన్ని పాఠశాలలలో 9 నుండి 15 సంవత్సరముల పిల్లలకు ఈ టీకాలు వేశారు. స్థానిక నారాయణ స్కూల్‌లో మంగళవారం ఆరోగ్య కార్యకర్తలు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో నాగరత్నం, రత్నం, సౌభాగ్యవతి, శ్రీవల్లి , లిల్లీగ్రేస్, పద్మజ తదితర అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జొన్నాడ విద్యార్థి ఎంపిక

ఆలమూరు : ఆలమూరు మండలం, జొన్నాడ గ్రామానికి చెందిన నార్గన దుర్గారావు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. మచలీపట్నంలో స్టూడెంట్స్ ఒలింపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో ప్రతిభ కనపరచి రాష్ట్ర జట్టుకు ఈ విద్యార్థి ఎంపికయ్యాడు. మహారాష్ట్రలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ఇతను పాల్గొంటున్నాడు. దుర్గారావు ప్రస్తుతం రాజమహేంద్రవరం వి.టి. కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఈ సందర్భంగా ఇతనికి గ్రామానికి చెందిన తాడి మెహెర్ ఆదిత్యారెడ్డి ఆర్థికంగా తోడ్పాటును అందించారు. జాతీయ స్థాయి పోటీలుకు ఎంపికయిన దుర్గారావుని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పెద్దలు అభినందించారు.

## కాపు ఉద్యమానికి మద్దతుగా స్వచ్ఛంద బంద్

రావులపాలెం : మండల పరిధి ఈతకోటలో కాపు ఉద్యమనేత ఆకుల రామకృష్ణ ఆధ్యర్యంలో జెఎసి నాయకులు, మహిళలు, విద్యార్థులు కాపులకు బి.సి. రిజర్వేషన్ కల్పించాలని ముద్రగడ పద్మనాభం చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈతకోటలో బంద్ నిర్వహించారు. ఈ బంద్‌లో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని కంచాల చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గృహ లబ్ధిదారుల ఎంపిక

రావులపాలెం : రావులపాలెం మండలం వెదిరేశ్వరం, కేతరాజుపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయా పంచాయితీల వద్ద తాహశీల్దార్ సిహెచ్ ఉదయభాస్కర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక, సెక్ డేటా, పల్స్ సర్వే డేటా పరిశీలనకు సంబంధించి సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, జన్మభూమి కమిటీ సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించి వెదిరేశ్వరంలో రెండు గ్రూపులకు వెలుగు శాఖ ద్వారా మొక్కలు నాటి, వాటిని సంరక్షణ బాధ్యత అప్పగించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య వధువుకు ఉచిత వివాహాలు

రావులపాలెం : నిరుపేద ఆర్యవైశ్యుల వధువులకు వివాహములు ఉచితముగా అక్టోబరు 6న నిర్వహిస్తామని నిర్వాహకులు పచ్చిపులుసు నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో శుభలేఖల నుండి సారె వరకూ అన్ని ఖర్చులు తామే భరిస్తామన్నారు. మగ పెండ్లి వారి నుండి 50 మంది, ఆడ పెండ్లి వారి నుండి 50 మంది పెండ్లికి పిలుచుకోవచ్చని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 98494 72073 నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

# ఢిల్లీ పయనం అయిన సి.ఎం., మంత్రుల బృందం

యానాం :పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి మంత్రివర్గ బృందం మూడు రోజుల ఢిల్లీ పర్యటనకు మంగళవారం పయనం అయ్యారు. పుదుచ్చేరి ప్రాంతానికి చెందిన వివిధ శాఖల పెండింగ్ ప్రాజెక్ట్‌ల గురించి సంబంధిత మంత్రులను కలవడంతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి వ్యవహారశైలిపై కాంగ్రెస్ అధిష్టానానికి వివరించడం పర్యటన ప్రదాన అజెండా. ఆగస్టు 16న హైదరాబాద్ పుదుచ్చేరి విమాన సర్వీసులను ట్రూజెట్ సంస్థ ప్రారంభించనున్న నేపధ్యంలో విమానయాన మంత్రిని, సంబంధిత అధికారులను ఆహ్వానించనున్నట్లు మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. పర్యాటక శాఖకు సంబంధించిన పలు ప్రాజెక్టులు, ఫ్లెడ్ మేనేజ్‌మెంట్ పథకం గురించి ఆయా మంత్రులను కలవనున్నట్లు తెలిపారు. తాజాగా 95 మెడిసన్ పీజీ సీట్లను ఎన్‌సిఎ రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం వలన పెన్‌టెక్ ద్వారా ఎంపికైనవారు నష్టపోతున్నట్లు తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారని దీనిపై పునః నిర్ణయం తీసుకోవాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరనున్నట్లు తల్లిదండ్రులకు హామీఇచ్చారు.

## జీజీహెచ్‌లో పారిశుద్ధ్య కార్మికుల నిరసన




కాకినాడ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్య కార్మికులు విధులు భహిష్కరించి నిరసన వ్యక్తంచేశారు. జీజీహెచ్‌లో పారిశుద్య నిర్వహణను ప్రయివేటు సంస్థకు అప్పగించి కార్మికుల వేతనాలు, పారిశుద్య నిర్వహణ ఆసంస్థకు అప్పగించారు . ఈ క్రమంలో సంస్థ కాలపరిమితి జూలై 31తో పూర్తికావడంతో కార్మికులు తమ మనుగడపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మిక సంఘం నాయకుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ రద్దయిన పారిశుద్య నిర్వహణ సంస్థ తమకు 3 నెలల జీతాలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సంస్థ కార్మికులకు కనీసవేతనం ఇవ్వలేదని అలాగే పిఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించడం లేదన్నారు.సంస్థ కాంట్రాక్టు రద్దు అవ్వడంతో తమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తమకు వేతనాలు ఎవరు చెల్లిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.

కనీస వేతనాలు 18 వేల రూపాయలు విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే 3 నెలల బకాయిలు చెల్లించాలన్నారు. సమస్య పరిష్కారం కాకుంటే వివిధ రూపాలలో తమ కార్మికుల ఐక్యత చాటుతూ నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో పలువురు పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## "చల్లా" ఆధ్వర్యంలో ముద్రగడకు మద్దతు వెల్లువ



ఆలమూరు : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్ధతుగా ఆలమూరు శ్రీకృష్ణదేవ రాయ కాపు అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు, గ్రామ కాపు సంఘం అధ్యక్షులు చల్లా నానాజీల ఆధ్వర్యంలో నిరసనల వెల్లువ రోజురోజుకు ఉదృతం అవుతుంది. ఈ నిరసన ఉద్యమంలో భాగంగా ఆలమూరులో క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించగా మంగళవారం చంద్రబాబు కాపులను బి.సి.లలో చేరుస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండు చేస్తూ కంచాలను గరిటెలతో కొడుతూ నిరసన తెలియజేసారు.

ఈ అందోళన కార్యక్రమంలో చల్లా మునీశ్వరమ్మ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొనగా కాపు నాయకులు రామానుజుల శేషగిరిరావు, చల్లా భూషణం, పురుషోత్తం వీర్రాజు, చిన్నం హరిబాబు, కొమ్మిశెట్టి తాతారావు, కోలా నాని, సుందర బూరయ్య, కొమ్మిశెట్టి మహాలక్ష్మి, కొటికలపూడి నాని తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఉంటాం

### - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : పేద విద్యార్థుల చదువుకు సహాయం అందచేస్తామని, వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 25వ వార్డు కోటవీధికి చెందిన చిట్టి ఆదిలక్ష్మి మూడేళ్ల కుమార్తె శ్యామల చదువుకు ఆర్థిక ఇబ్బంధులు శాపంగా మారాయని ఆమె ప్రజాదర్బార్లో ఎమ్యెల్యేను కలిసి గోడు వెల్లబోసుకుంది. దానికి స్పందించి తక్షణ సాయంగా రూ. 3 వేలు స్వంతనిధులు నిధులు అందచేశారు. చిన్నారి చదువుకు సాయం అందిస్తానని బరోసా ఇచ్చారు.

ప్రధమ బాలవచన్ లోని 300 మంది చిన్నారులకు పుస్తకాలు, బ్యాగులు, ఆటవస్తువులు, పలకలు అందచే శారు. కార్యక్రమంలో బుచ్చా రామరెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

# చిత్రభాను

## క్రేజ్ పెరిగిన సాయిపల్లవి

మలయాళంలో వచ్చిన ప్రేమమ్ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టారు సాయి పల్లవి. భాష అర్థం కాకపోయినా ప్రేమమ్ చిత్రంలో ఆమె నటన, డ్యాన్స్‌తో తెలుగు ప్రేక్షకులు పిచ్చెక్కిపోయారు. ఫిదా రిలీజ్ ముందు వరకు సాయి పల్లవి ఎప్పుడెప్పుడు తెలుగు తెరకు పరిచయం అవుతుందా అని ప్రేక్షకులు కళ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూశారు. సినిమా తర్వాత చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా సాయి పల్లవి నటనకు ఫిదా అయిపోయారు. ఫిదా రిలీజ్ తర్వాత సాయి పల్లవి గ్రాఫ్ ఒక్కసారిగా ఊహించని విధంగా మారిపోయింది. సాయి పల్లవి అని పిలువడం మానేసి భాన్సువాడ భానుమతి అనే పేరుతో పిలవడం మొదలుపెట్టారు. సినీ పరిశ్రమలో వేదిక ఏదైనా గానీ, కార్యక్రమం ఏదైనా సాయి పల్లవి నామస్మరణతో మార్మోగిపోయింది. హీరోలుందరూ ఆసక్తి ఎదురు చేసేంతగా సాయి పల్లవి క్రేజ్ ఎంతగా పెరిగిపోయింది. ఇటీవల జరిగిన ఫిదా సంబురాలు కార్యక్రమంలో సాయి పల్లవిని ఆకాశానికి ఎత్తేశారు. సాయి పల్లవి లేకుండా ఫిదాను ఊహించుకోవడం కష్టం అనే అభిప్రాయం వ్యక్తమైంది. ఫిదా సినిమాకు సాయి పల్లవి గుండెకాయ అని శేఖర్ కమ్ముల పేర్కొనడం గమనార్హం. శేఖర్ కమ్ముల మాటను బట్టి చూస్తే ఫిదా విజయంలో ఆమె పాత్ర ఏంటో అర్థమవుతుంది. ఫిదా సినిమాకు ముందు సాయి పల్లవి సుమారు 30 లక్షలు తీసుకొనేదని టాక్. ఫిదా ఘన విజయం తర్వాత సాయి పల్లవి ఒక్కసారిగా ఊహించని విధంగా రెమ్యునరేషన్ పెంచినట్టు సమాచారం. ప్రస్తుతం సాయి పల్లవి 70 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్టు తాజా సమాచారం. రానున్న రోజుల్లో ఈ పారితోషికం విలువ కోటి రూపాయలు దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదనే మాట వినిపిస్తున్నది.



## మై లిటిల్ ఏంజెల్...



తమ చిన్నారుల మోములో విరిసే చిరునవ్వులే అమ్మానాన్నల గుండెల్లో కోటి వెలుగుల్ని నింపుతాయి. జిలిబిలి పలుకులు, చిట్టిపొట్టి మాటలతో ఇల్లంతా నడయాడుతు వారు చేసే చిలిపి చేష్టలతో తల్లిదండ్రులు పరమానందభరితులవుతారు. పై ఫొటోను చూస్తే అల్లు అర్జున్ అదే ఆనందానుభూతికి లోనవుతున్నట్లు కనిపిస్తున్నది. తన ముద్దుల తనయ అర్హ ఫొటోను సోమవారం ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు అల్లు అర్జున్. నేను, నా చిన్నారి దేవత అల్లు అర్హ అంటూ ఫొటోకు అందమైన వ్యాఖ్యానాన్ని జత చేశారు. ఈ ఫొటో సోషల్‌మీడియాలో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నది

## ఒక్క ఫైట్...20కోట్లు!

మహేష్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న స్పైడర్ చిత్రంలోని ఓ కీలక పోరాటఘట్టం కోసం దాదాపు 20కోట్లు వెచ్చించారనే వార్త దక్షిణాది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలో మహేష్‌బాబు పోలీస్ గూఢచారి పాత్రలో కనిపిస్తారని చెబుతున్నారు. సస్పెన్స్, థ్రిల్లర్ అంశాల మేళవింపుతో దర్శకుడు మురుగదాస్ ఈ చిత్రాన్ని ట్కాస్టైలిష్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే మహేష్‌బాబు, ప్రతినాయకుడు ఎస్.జె.సూర్య మధ్య ఓ పోరాట ఘట్టాల్ని తెరకెక్కించారు. ఎనిమిది నిమిషాల పాటు సాగే ఈ ఎపిసోడ్ సినిమాకు ప్రధానాకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతున్నది. కథాగమనంలో కూడా ఈ ఫైట్ సీక్వెన్స్ కీలక మలుపుగా వుంటుందని తెలిసింది. ఎనిమిది నిమిషాల సన్నివేశం కోసం దాదాపు ఇరవై కోట్ల భారీ వ్యయాన్ని చేశారని సమాచారం. గ్రాఫిక్స్ హంగులతో ఈ పోరాట ఘట్టాల్ని తీర్చిదిద్దారని తెలిసింది. తమిళ, తెలుగు భాషల్లో రూపొందుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నెల 2న బూమ్ బూమ్ అనే గీతాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ నెల 9న మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక టీజర్‌ను విడుదల చేయనున్నారు. రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దసరా కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: సంతోష్‌శివన్, సంగీతం: హేరిస్‌జైరాజ్, ఎడిటింగ్: శ్రీకరప్రసాద్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాత: ఎన్.వి.ప్రసాద్.





## టోటల్ ఇండస్ట్రీని కవర్ చేసిన బోయపాటి

బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ కథానాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం జయజానకినాయక. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో వి.వి.వినాయక్, బోయపాటి శ్రీను, జగపతిబాబు, మిర్యాల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్ ప్రీత్ సింగ్, శరత్‌కుమార్, వాణీ విశ్వనాథ్, రైటర్ రత్నం, సినిమాటోగ్రాపర్ రిషి పంజాబీ, దేవిశ్రీప్రసాద్, సాహిసురేష్, ప్రేమ్ రక్షిత్, కోటగిరి వెంకటేశ్వరరావు, తరుణ్ అరోరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయపాటి స్పీచ్ ఆకట్టుకుంది. ఇండస్ట్రీ మొత్తాన్ని కవర్ చేస్తూ బోయపాటి ప్రసంగం ఆకట్టుకుంది. బోయపాటి మాట్లాడుతూ.... %----%ఈ సంవత్సరం తెలుగు పరిశ్రమలో నాలుగు అదుతాలు జరిగాయి. మొదటిది కళాతపస్వి కె.విశ్వనాథ్‌గారికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు రావడం, రెండో బాహుబలి 2 విడుదలై భారీ విజయం సాధించి దేశ విదేశాల్లో తెలుగువాళ్లందరూ తలెత్తుకునేలా చేయడం, మూడోది దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకే థియేటర్‌లో 1084 రోజులు ఆడిన సినిమాగా 'లెజెండ్' రికార్డ్ క్రియేట్ చేయడం, నాలుగోది వస్తారా రారా..అని మీమాంసలో ఉన్నప్పుడు చిరంజీవిగారు ఖైదీ నంబర్ 150 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి 150 కోట్ల కలెక్షన్స్‌ను రాబట్టుకుని తెలుగు సినిమా స్టామినాను ప్రూవ్ చేయడం లాంటివి జరిగాయని బోయపాటి అన్నారు.

## క్యాథరిన్ ఐటం సాంగ్: హాటో.. హాటస్య.. హాటోభ్యహ!



బోయపాటి శ్రీను దర్శకత్వంలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా తెరకెక్కుతున్న 'జయ జానకి నాయక' సినిమా కోసం హీరోయిన్ క్యాథరిన్ ఐటం గర్ల్‌గా మారింది. 'ఎ ఫర్ యాపిల్ బి ఫ్ బుజ్జులు' అంటూ సాంగే ఈ సాంగులో క్యాథరిన్ యమ హాటుగా కనిపించింది. సోమవారం సాయంత్రం 'జయ జానకి నాయక' ఆడియో రిలీజ్ జరిగింది. ఇదే సమయంలో చిత్ర ట్రైలర్ తో పాటు, ఐటం సాంగ్ టీజర్ కూడా రిలీజ్ చేశారు. ఈ టీజర్ రిలీజ్ చేయడం ద్వారా క్యాథరిన్ హాట్ అండ్ సెక్సీ అందాలు చూపించి మాస్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. హీరోయిన్‌గా సినిమాలు చేసుకుంటున్న క్యాథరిన్ ఈ సినిమాలో ఐటం సాంగ్ చేయడానికి కారణం..... భారీగా రెమ్యూనరేషన్ ఆఫర్ చేయడమే అని తెలుస్తోంది. గతంలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా వినాయక్ దర్శకత్వంలో వచ్చిన 'అల్లు శ్రీను' సినిమాలో కూడా తమన్నాకు భారీ రెమ్యూనేషన్ ిప్పించి ఐటం సాంగ్ చేయించిన సంగతి తెలిసిందే. ఇంతకు ముందు బోయపాటి దర్శకత్వంలో వచ్చిన 'సరైనోడు' మూవీలో క్యాథరిన్ హీరోయిన్‌గా నటించింది. తన కోసం 'జయ జానకి నాయక' సినిమాలో ఐటం సాంగ్ చేయాలని, నీ కెరీర్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా నేను చూసుకుంటాను, నా తర్వాత సినిమాల్లో అవకాశం ఇప్పిస్తాను, ఈ సినిమాకు భారీగా రెమ్యూనరేషన్ ఇప్పిస్తాను అని బోయపాటి ఆమెను కన్విన్స్ చేసినట్లు టాక్. నిర్మాతలతో మాట్లాడి కేథరిన్‌కు భారీగా రెమ్యూనరేషన్ ఇప్పించిన బోయపాటి.... ఐటం సాంగులో ఆమెను ఎంత హాటుగా చూపించాలో అంత హాటుగా చూపించారు.


| | | | |
|---|---|---|---|
| వైజాగ్ | మెలోడి AC 4K DOLBY ATMOS | ఎస్.కోట | శ్రీనివాస AC DTS |
| వైజాగ్ | శ్రీకన్య AC DTS | నరసన్నపేట | శ్రీవెంకటేశ్వర AC DTS |
| వైజాగ్ | కామేశ్వరి AC DTS | పాడేరు | వెంకటరమణ DTS |
| వైజాగ్ | శారద AC DTS | హిరమండలం | వరలక్ష్మి DTS |
| వైజాగ్ | CMR ఐనాక్స్ AC DTS | మందస | మహేంద్ర DTS |
| వైజాగ్ | వరుణ్ ఐనాక్స్ AC DTS | గార | శ్రీ సూర్యమహల్ DTS |
| వైజాగ్ | చిత్రాలయ ఐనాక్స్ AC DTS | ఆమదాలవలస | శ్రీదేవిమహల్ DTS |
| వైజాగ్ | ముక్తాస్ ఎ2 ఐనాక్స్ AC DTS | కోటబొమ్మాళి | అనుపమ DTS |
| 104 ఏరియా | శ్రీలక్ష్మీ నరసింహ స్క్రీన్-1 AC DTS | పైడిభీమవరం | వెంకటరమణ AC DTS |
| గోపాలపట్నం | శంకర AC DTS | భోగాపురం | గోపాలకృష్ణ AC DTS |
| గాజువాక | మోహిని 70MM AC DOLBY ATMOS | అలకు | జోతి DTS |
| గాజువాక | లక్ష్మీకాంత్ AC DTS | పాతపట్నం | ఉమామహల్ DTS |
| శ్రీహరిపురం | S.V.C.లిఖిత AC DTS | కొత్తకోట | రవిటాకీస్ DTS |
| షీలానగర్ | STBL Sc-3 : 4 Shows, Sc-1 : 2Shows(Outdoor) | మాకవారిపాలెం | శ్రీకన్య DTS |
| అచ్యుతాపురం | STBL Sc-2 : 4 Shows | తిమ్మాపురం | లక్ష్మీనరసింహ AC DTS |
| పెద్దగంట్యాడ | అరుణ AC DTS | మక్కువ | పద్మశ్రీ DTS |
| కూర్మన్నపాలెం | అన్నపూర్ణ AC DTS | వీరఘట్టం | బి.ఎం.ఆర్ DTS |
| పెందుర్తి | నటరాజ్ స్క్రీన్-1 AC DTS | బలిజిపేట | రామకృష్ణ DTS |
| అనకాపల్లి | రామచంద్ర AC DTS | పూసపాటిరేగ | శ్రీసాయికృష్ణ AC DTS |
| అనకాపల్లి | మినీ సత్యనారాయణ AC DTS (ప్రారంభ చిత్రం) | కె.డి.పేట | స్వామిసత్యనారాయణ DTS |
| యలమంచిలి | శ్రీసీతాచిత్రమందిర్ AC DTS | జామి | జోతి DTS |
| పాయకరావుపేట | సాయిమహల్ DTS | దార్లపూడి | వరహా DTS |
| చోడవరం | శ్రీ సాయిలక్ష్మీ స్క్రీన్-1 AC DTS | వేములపూడి | వెంకటవేమ AC DTS |
| దేవరాపల్లి | మహేశ్వరి AC DTS | | |
| నర్సీపట్నం | రాజు AC DTS | | |
| కొత్తవలస | రాజా AC DTS | | |
| విజయనగరం | హిమగిరి AC DTS | | |
| విజయనగరం | న్యూపూర్ణ AC DTS | | |
| విజయనగరం | NCS ఐనాక్స్ AC DTS | | |
| పొందూరు | ఊర్వశి AC DTS | | |
| సాలూరు | లక్ష్మీ AC DTS | | |
| సోంపేట | శ్రీనివాస DTS | | |
| బొబ్బిలి | శ్రీలక్ష్మీ AC DTS | | |
| పార్వతీపురం | సౌందర్య AC DTS | | |
| మాడుగుల | కనకరత్న DTS | | |
| పాలకొండ | రామ్‌కళామందిర్ AC DTS | | |
| తగరపువలస | గణేష్ AC DTS | | |
| నెల్లిమర్ల | శ్రీ శ్రీనివాస DTS | | |
| ఇచ్ఛాపురం | మణికంఠ AC DTS | | |
| మధురవాడ | దుర్గ DTS | | |
| గజపతినగరం | సూర్యమహల్ AC DTS | | |
| టెక్కలి | సుదర్శన్ DTS | | |
| రాజాం | శ్రీ సీతారామ AC DTS | | |
| చీపురుపల్లి | అనురాగ్ AC DTS | | |
| కొత్తూరు | ఉమాశంకర DTS | | |
| కవిటి | మహాలక్ష్మి DTS | | |
| శ్రీకాకుళం | సరస్వతి AC DOLBY ATMOS | | |
| శ్రీకాకుళం | సన్‌మ్యాక్స్ AC DTS | | |
| పలాస | అన్నపూర్ణ AC DTS | | |

రచ్చ, బెంగాల్‌టైగర్ చిత్రాల దర్శకుడు సంపత్‌నంది అందించిన స్టైలిష్ ఎంటర్‌టైనర్!!




రిలీజ్: శ్రీబాలాజీ ఫిలింస్, 50-42-8/1, పి & టి కోలనీ, గురుద్వార దగ్గర, సీతమ్మధార, విశాఖపట్నం-13 ఫోన్: 2512299, సెల్: 9848982121, 9704089888

# జిల్లాలో వనం-మనం కార్యక్రమం విజయవంతం చేయండి

## జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నంః జిల్లాలో వర్షాలు బాగా కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటి వనం - మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వనం - మనం కార్యక్రమాన్ని యజ్ఞంలా భావించి ఈ నెలాఖరులోపల లక్ష్యాలను అదిగమించాలని అధికారులను ఆదేశించారు. తెన్నేటి పార్క్ నుండి భీమిలి వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు మినహా జిల్లాలో 12 రోడ్లను ఆర్ అండ్ బి శాఖకు కేటాయించడం జరిగిందన్నారు. ఆ రోడ్లకిరువైపులా మొక్కలు నాటాలని ఆర్ అండ్ బి ఎస్ఇ ఎస్ఎన్ మూర్తిని ఆదేశించారు. గ్రీన్ విశాఖలో భాగంగా ఎన్‌టిపిసిలో 24 వేల మొక్కలను నాటడం జరిగిందని ఉడా అధికారులు తెలిపారు. మద్దిలపాలెం నుండి లంకెలపాలెం వరకు జాతీయ రహదారి వెంబడి 25 వేల మొక్కలు నాటుతున్నట్లు జివిఎంసి ఉద్యానవన శాఖ అధికారి దామోదర్ తెలిపారు. కైలాసగిరి, ఉడాపార్క్, హెల్త్ ఎరీనా, శివాజీ పార్క్, సెంట్రల్ పార్కులలో 22 వేల మొక్కలను నాటుతున్నట్లు ఉడా డిఎఫ్ఓ రాజారావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి జయప్రకాష్ నారాయణ్, డ్వామా ప్రాజెక్టు అధికారి కల్యాణ్ చక్రవర్తి, డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, డిఎఫ్ఓ సోషల్ ఫారెస్ట్రీ, నర్సీపట్నం, విశాఖపట్నం డిఎఫ్ఓలు పాల్గొన్నారు.

# కోహ్లీ జెర్సీ వేలం

## చిన్నారుల విద్య కోసం రూ.3.25 లక్షలు ప్రకటన




లండన్: పాక్ క్రికెట్ జట్టు మాజీ సారథి షాహిద్ అఫ్రిది తన వద్ద ఉన్న విరాట్ కోహ్లీ జెర్సీకి వేలం నిర్వహించారు. అఫ్రిది ఎస్ఏ ఫౌండేషన్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో లండన్‌లో అఫ్రిది ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేశాడు. అనంతరం తన దగ్గర ఉన్న భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ జెర్సీకి వేలం పాట నిర్వహించాడు. వేలంలో ఈ జెర్సీ 4,300 యూరోలకు (సుమారు రూ.3,25,740) అమ్ముడుపోయింది. దీంతో పాటు తన దగ్గర ఉన్న పలువురి ఆటగాళ్లకు చెందిన జెర్సీలను అఫ్రిది వేలంలో ఉంచాడు. వేలం ద్వారా వచ్చిన నగదును తన ఫౌండేషన్ ద్వారా చిన్నారుల విద్య కోసం వినియోగించనున్నట్లు ఈ సందర్భంగా అఫ్రిది తెలిపాడు.

2016లో భారత్‌లో టీ20 ప్రపంచ కప్ టోర్నీ సమయంలో కోహ్లీ.. అఫ్రిదికి తన జెర్సీని కానుకగా అందజేశాడు. టోర్నీలో భాగంగా గ్రూప్ స్టేజ్‌లో ఇరు జట్ల మధ్య మ్యాచ్ అనంతరం కోహ్లీ జెర్సీపై భారత ఆటగాళ్లు కోహ్లీ, యువరాజ్ సింగ్, నెహ్రా, బుమ్రా, రైనా, పవన్ నేగి, సమి, జడేజా, భువనేశ్వర్, రహానె, ధావన్, అశ్విన్ పాండ్య సంతకాలు చేసిన జెర్సీని అఫ్రిదికి అందజేశారు.

అఫ్రిది లండన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి క్రికెటర్లు మహ్మద్ అమిర్, ఇమాద్ వసీం కూడా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి అఫ్రిది ఫౌండేషన్ తరపున థార్ ఆస్పత్రికి 20 మంచాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# ఆ వీసాకు ఎక్కువ దరఖాస్తులు భారత్ నుంచే




వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక హెచ్-1బి వీసాల అంశంపై తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అయితే, ఈ వీసాలు కల్గివున్న వారిలో మన భారతీయులు అధికమని యూఎస్‌సీఐఎస్ అధికారిక నివేదిక వెల్లడించింది. గత 11 ఏళ్లలో సుమారు 21 లక్షలకు పైగా భారత్‌కు చెందిన ఐటీ ఉద్యోగులు హెచ్-1బి వీసాల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు ఆ నివేదిక వెల్లడించింది. అయితే దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువ మందికి అర్హతలు లేకపోవడంతో వాటిని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ (యూఎస్‌సీఐఎస్) తిరస్కరించిందని నివేదిక స్పష్టంచేసింది.

హెచ్1-బి వీసాలు పొందిన వారి వేతనాల సగటును చూసినట్టయితే ఈ 11 ఏళ్లలో 92,317 డాలర్లుగా ఉన్నట్లు పేర్కొంది. అంతేకాకుండా వారిలో అధికశాతం డిగ్రీ, పీజీలు చదివినవారే కావడం గమనార్హం. 2007 నుంచి ఈ ఏడాది జూన్ వరకు పరిశీలిస్తే.. యూఎస్‌సీఐఎస్‌కు హెచ్-1బి వీసాల కోసం 34 లక్షల దరఖాస్తులు రాగా.. వాటిలో సుమారు 21లక్షల దరఖాస్తులు భారత్‌నుంచే రావడం విశేషం. ఈ కాలంలోనే అమెరికా 26లక్షల మందికి హెచ్1బి వీసాలను జారీ చేసినట్టు యూఎస్‌సీఐఎస్ తన నివేదికలో వెల్లడించింది. ఈ పదేళ్లలో హెచ్-1బి వీసాలకు దరఖాస్తు చేసుకున్నవారిలో భారతీయులే అధికం. చె%నా నుంచి 2,96,313, ఫిలిప్పీన్స్ నుంచి 85,918, దక్షిణ కొరియా నుంచి 77,359, కెనడా నుంచి 68,228 మంది దరఖాస్తు చేసుకున్నవారిలో ఉన్నారు.

ఈ దశాబ్దకాలంలో అమెరికా జారీచేసిన హెచ్-1బి వీసా లబ్ధిదారుల్లో 25 నుంచి 34 ఏళ్లలోపు వారే అధికం. అలాగే సుమారు 20 లక్షల వీసాలు కంప్యూటర్ సంబంధమైన వృత్తుల్లో వివిధ కేటగిరీల వారికే జారీచేసినట్టు నివేదికలో పేర్కొన్నారు. అలాగే ఈ 11 ఏళ్లలో 2వేల మందికి పైగా ఈ హెచ్-1బి వీసాలను 65ఏళ్లు దాటిన వారికి మంజూరు చేయగా.. ఈ ఏడాదిలో 122 మందికి ఈ వీసాలను జారీ చేశారు. 2007లో ఈ వీసాలు ఉన్న ఉద్యోగులకు సగటును 68,159 డాలర్లుగా ఉన్న వేతనాలు ప్రస్తుతం 92,317 డాలర్లకు పెరిగింది. అమెరికా ఏటా 70 నుంచి 80శాతం విదేశీ ఉద్యోగులను భారత్ నుంచే తీసుకుంటున్నట్టు నివేదిక తెలిపింది. ట్రంప్ నేతృత్వంలోని రిపబ్లికన్ ప్రభుత్వం ఈ వీసా నిబంధనలపై సమీక్షిస్తోంది.

## బుద్ధం శరణం గచ్ఛామి..





ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లోని ఆరుబయలు రంగస్థలాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నం జరుగుతోందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు అన్నారు. కళాభారతిలో గురుప్రసాద్ కల్చరల్ ఫౌండేషన్ & యువ కళావాహిని వారి 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రమణకం చారిత్రాత్మక నాటక దృశ్యాలు. నాటకం రచన లక్ష్మీపార్వతి, నాటకీకరణ విజయభాస్కర్, దర్శకత్వం గోవాడ వెంకట్, నిర్వహణ బొప్పన నర్సింహారావు.

# జడేజా 1 స్థానం.. అశ్విన్ 2వ స్థానం

## ఐసీసీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్



దుబాయ్: ఐసీసీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇండియన్ స్పిన్నర్లు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. రవీంద్ర జడేజా ఫస్ట్ ప్లేస్‌లో, రవిచంద్రన్ అశ్విన్ రెండోస్థానంలో ఉన్నారు. ఇక బ్యాట్స్‌మెన్ లిస్ట్‌లో చెతేశ్వర్ పుజారా 4, కెప్టెన్ విరాట్ కోహ్లీ 5వ స్థానంలో నిలిచారు.

శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్‌లో ఈ ఇద్దరూ సెంచరీలు చేసిన విషయం తెలిసిందే. టీమ్ ర్యాంకింగ్స్‌లో ఇండియా నంబర్ స్థానంలోనే కొనసాగుతున్నది.

# తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్ టీకాలే శరణ్యం



అమరావతిః సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం చిన్నారులకు ఎం ఆర్ టీకాలు వేసిన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాలను సభాపతి డాక్టర్ కోడెల పరిశీలించారు. పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు, కమీషనర్ శ్రీనివాసరావు, డాక్టర్ మంత్రూనాయక్, తాడువాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిథాలీరాజ్‌కి బీఎండబ్ల్యూ కారు



హైదరాబాద్: ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత మహిళల జట్టు సారథి మిథాలీరాజ్‌కు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు చాముండేశ్వరినాథ్ బీఎండబ్ల్యూ కారును కానుకగా అందజేశారు. గోపీచంద్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాముండే శ్వరినాథ్.. మిథాలీ రాజ్‌కి కారు తాళాలు అందించారు.

ఇంగ్లాండ్‌లో ప్రపంచకప్‌లో భారత్ సెమీఫైనల్లో విజయం సాధించిన అనంతరం చాముండేశ్వరినాథ్.. సారథి మిథాలీకి బీఎండబ్ల్యూ కారును అందజేస్తానని వెల్లడించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో మంగళవారం గోపిచంద్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మిథాలీకి కారును అందజేశారు. 2016లో రియో ఒలింపిక్స్‌లో పతకాలు గెలిచిన పీవీ సింధు, సాక్షి మాలిక్, తృటిలో పతకం చేజార్చుకున్న దీప కర్మాకర్, సింధు కోచ్ గోపిచంద్‌కి చాముండేశ్వరినాథ్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ చేతుల మీదుగా బీఎండబ్ల్యూ కార్లు అందజేసిన సంగతి తెలిసిందే.

# 'ఆ క్రికెటర్ ఆట కోసం ఎదురుచూస్తున్నా'



న్యూఢిల్లీ:టీమిండియా ఓపెనర్ శిఖర్ ధావన్‌పై శ్రీలంక దిగ్గజ ఆటగాడు సనత్ జయసూర్య ప్రశంసలు కురిపించాడు. శిఖర్ ధావన్ ఎటాక్ ను చూస్తుంటే తాను క్రికెట్ ఆడిన రోజులు గుర్తుస్తున్నాయన్నాడు. గతంలో తన ఎటాక్ కు, ప్రస్తుత ధావన్ ఎటాక్ కు చాలా పోలికలున్నాయని జయసూర్య అభిప్రాయ పడ్డాడు. తమ జట్టుతో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్ లో భారీ సెంచరీ చేసిన ధావన్ ఆటను ఎంతగానో ఎంజాయ్ చేశానన్నాడు.




# తల్లి పాల సంస్కృతిని అందరూ ప్రోత్సహించాలి




సాగర్‌నగర్ః ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగక రంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్క ృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు పిలుపునిచ్చారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిమ్సర్ వైద్య కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్ర మంలో ఆయన ప్రసంగించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55 శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతు న్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శక సూత్రాల ప్రకారం బిడ్డ పుట్టిన అరగంటలోపల ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తల్లిపాలను పట్టించాలని, తల్లి పాలు పురిటి బిడ్డలకు అందించాలని తెలిపారు. పుట్టిన బిడ్డకు ఆరు మాసాల వరకు తల్లి పాలు తప్ప ఏమీ ఇవ్వకూడదని ఇది రెండేళ్ల వరకు కొనసాగించవచ్చునని డాక్టర్ రావు పేర్కొన్నారు. తల్లి పాల వల్ల రోగ నిరోధక శక్తి పెరగటంతో పాటు జీర్ణాశయ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com